ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
మంగళవారం 26 నవంబరు 2024 | 5



హర హర మహాదేవ

శివయ్యా.. చూడయ్యా.. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తజనం పోటెత్తారు.. రాజమహేంద్రవరం కోటిలింగాల ఘాట్, పుష్కరఘాట్, సరస్వతి ఘాట్, గౌతమి ఘాట్, కొవ్వూరు గోష్పాదక్షేత్రం, ధవళేశ్వరం రామపాదాల రేవు తదితర రేవులు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే గోదావరి ఘాట్లకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. గోదావరిలో పుణ్యస్నానాలు చేశారు.. లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం గోదావరిలో స్నానాలు చేసి ఓం నమఃశివాయ అంటూ కార్తీక దీపాలు వదిలారు..అనంతరం ఆలయాలకు వెళ్లారు. దీనిలో భాగంగా ఆలయాలు తెల్లవారుజాము నుంచే మధ్యాహ్నం వరకూ భక్తులతో నిండిపోయాయి.. ఆలయాల్లోనూ కార్తీక దీపాలు పెట్టి చల్లంగ చూడు స్వామి అంటూ వేడుకున్నారు.. శివయ్యకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. చివరి సోమవారం సందర్భంగా ఆలయాల్లో అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు.



రంగంపేటలో ఇలా..





అమ్మా.. నీకు నేనున్నా.. తల్లికి గోదావరి స్నానం చేయిస్తున్న కుమారుడు



భయపడకు..నేనున్నా..

నీకు నేను.. నాకు నువ్వు : భార్యను పట్టుకుని కార్తీక దీపం వదలమంటున్న భర్త

హుకుంపేట కార్యదర్శి ఎవరు?

- గతంలో రాజశేఖర్ సస్పెన్షన్
- రఘుదేవపురంలో నిధుల దుర్వినియోగం ఆరోపణ
- ఎఫ్ఏసీగా కాశీవిశ్వనాథ్
- కోర్టు ఆర్డరుతో వచ్చి రాజశేఖర్ జాయినింగ్
- అయోమయంలో సిబ్బంది

రాజమహేంద్రవరంరూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):హు కుంపేట పంచాయతీ కార్యదర్శి ఎవరో తెలి యని పరిస్థితి. సీతానగరం మండలం రఘు దేవపురం పంచాయతీలో పనిచేస్తున్న సమయంలో రూ.15,83,281 నిధులు దుర్వినియోగం చేశారన్న అభియోగంపై హుకుంపేట పంచాయతీ కార్యదర్శి రాజ శేఖర్‌ను విధుల నుంచి తొలగించి పం చాయతీరాజ్ కమీషనర్‌కు సరెండర్ చేస్తూ నవంబరు 2న జిల్లా అధికా రులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేప థ్యంలో బొమ్మూరు పంచాయతీ కార్య దర్శి కాశీవిశ్వనాథ్‌కు నవంబరు 15న ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగిస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ వరకు బాగానే ఉంది. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా పంచాయతీరాజ్ కార్యాల యానికి సరెండర్ చేసే అధికారం జిల్లా అధికారులకు లేదంటూ గ్రేడ్-1 కార్య దర్శి రాజశేఖర్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై రాజశేఖర్‌కు అనుకూలంగా కోర్టు తీర్పుఇచ్చింది. కోర్టు ఆర్డరు కాపీతో జిల్లా పంచాయతీ అధికారి ప్రొసీడింగ్స్ లేకుండానే హుకుంపేట పంచాయతీ కార్యాలయంలో విధుల్లో చేరారు.దీంతో హుకుంపేట పంచాయతీ కార్యదర్శి ఎవర నేది సందిగ్ధంలో ఉంది. దీనిపై రూరల్ ఎంపీడీవో శ్రీనివాసరావును వివర ణ కోరగా కోర్టు ఆర్డరు ఉన్నా డీపీవో నుంచి జాయినింగ్ ప్రొసీడింగ్స్ ఉంటేనే విధుల్లో చేరాలని స్పష్టం చేశారు. దీంతో పం చాయతీ కార్యదర్శి రాజశేఖరా లేక ఎఫ్ఏసీ కాశీవిశ్వనాథా తెలియక సిబ్బం ది,గ్రామస్తులుతలలు పట్టుకుంటున్నారు.

నేడు శృంగేరి పీఠాధిపతి రాజమహేంద్రవరం రాక

రాజమహేంద్రవరం కల్చరల్ నవంబర్ 25(ఆంధ్రజ్యోతి): ధర్మయాత్రలో భాగంగా శృంగేరి జగద్గురువు విధుశేఖర భారతి మహాస్వామి ఈ నెల 26,27,28,29 తేదీల్లో రాజమహేంద్రవరం విచ్చేస్తున్నట్టు కన్వీనర్లు విశ్వనా థం భాస్కరరామ్,మద్దూరి శివ సుబ్బారావు సోమవారం తెలిపారు. గోదావరి గట్టున ఉన్న శ్రీ శృంగేరి శంకర మఠం, త్యాగరామనారాయణ దాస సేవా సమితి ప్రాంగణాల్లో జరిగే పలు కార్యక్ర మాల్లో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్ర మంలో శంకరమఠం ధర్మాధికారు వేలూరి బాలాజీ,వేదుల శేషగిరి వరప్రసాద్,గౌ తమీ నేత్రాలయ సీఈవో వి.విజయ్‌కు మార్,వక్కలంక శ్రీరామచంద్రమూర్తి, మ ద్దూరి శివరామ శశిభూషణ్,డాక్టర్ శ్రీనివా సరెడ్డి,డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

కలెక్టర్ ప్రశాంతి హెచ్చరిక

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విద్యార్థు లు ఫీజు చెల్లించలేదనే కారణంతో తరగ తుల నుంచి పంపడం, హాల్ టిక్కెట్లు ఇ వ్వకపోవడం, పరీక్షలు, ప్రాక్టికల్స్ పరీక్ష లు రాయనివ్వకుండా చేస్తే సంబంధిత క ళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామ ని కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన వి డుదల చేశారు. విద్యార్థులకు సంబంధిం చి 2024-25 విద్యాసంవత్సరం నుంచి ప్ర భుత్వం కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. వీటి ప్రకారం జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్ర భుత్వం నుంచి ఉపకార వేతనంకు అర్హత కల్గిన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా వ్యవహరించాలన్నారు.

పుణ్యమా.. పాపమా!?



కొవ్వూరులో మెట్లపైనే దీపాలు.. పక్కనే మెట్లపై వదిలేసిన అరటిపండ్లు

గోదారంతా వ్యర్థాలమయం

- కలుషితమవుతున్న మహానది
- విడిచిన దుస్తులు అందులోకే
- గోదావరిలోకే ప్లాస్టిక్ కవర్లు
- నూనె సీసాలు అక్కడే
- అరటి పండ్లు..ఆకులు
- మారని భక్తజనం తీరు
- పారిశుధ్య సిబ్బందికి ఇక్కట్లు
- రాజమహేంద్రవరంలో జ్వరాలు



పుష్కరఘాట్ వద్ద గోదావరిలో దిగి చెత్త తీస్తున్న పారిశుధ్య కార్మికుడు

రాజమహేంద్రవరం/కొవ్వూరు,నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి) : కార్తీక మాసం కావడంతో పుణ్యం కోసం వేలాదిగా భక్తజనం గోదావరి స్నానాలు చేస్తున్నారు.. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వేలాది భక్తజనం తరలి వచ్చారు. అయితే పుణ్యస్నానాలు సరే..భక్తులు అవగాహన లేక అక్కడ చేసే పనులతో పాపాన్ని మూటగట్టుకుంటున్నారు.పూజల పేరిట నదులు, పర్యావరణాన్ని కలుషితం చేయడం మహాపాప మని హైందవ ధర్మం చెబుతోంది. ప్రస్తుతం భక్తులు అదే చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా రాజమహేంద్రవరంలో కోటిలింగాలఘాట్, పుష్క రఘాట్, సర స్వతి ఘాట్, గౌతమి ఘాట్, ధవళేశ్వరంలో రామపాదాల రేవు, కొవ్వూరులో గోష్పాదక్షేత్రం,తీపర్రు తదితర ప్రాంతాల్లో గోదా వరి రేవులు ఉన్నాయి. ఈ రేవులను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. కార్తీక మాసం సందర్భంగా ఆయా ఘాట్ల వద్ద ప్రతి రోజూ వేలాది మంది భక్తజనం కార్తీక దీపాలు విడిచి పెడుతున్నారు. పూజలు చేస్తూ ప్రమిదలు, అగ రవత్తులు, అరటి పండ్లు తదితర పూజా సామగ్రిని అక్కడే వదిలి వేయడం లేదా ఆ నీటి లో పడేయడం చేస్తున్నారు. దుస్తులు, దీక్షాధా రులు తమ మాలలను కూడా నీటిలోకి విసిరేస్తు న్నారు.దీని వల్ల నీటి వనరులు కలుషితం అవు తున్నాయి.నూనె, షాంపూ, సబ్బు వంటివి నీటి లోని జీవరాశులకు హాని చేస్తున్నాయి.నీటిలో స్నానాలకు వెళుతున్న వారికి ప్రమిదలు, గాజు లు, కొబ్బరి చిప్పల పెంకులు గుచ్చుకొని గాయ పడుతున్నారు.పూజా సామగ్రిని వినియోగించిన తర్వాత ఒడ్డున,మెట్లపై వ్యర్థాలుగా వదిలేయ డంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏదేమైనా ప్రార్థనలు, పూజలు వంటివి ఎదుటి వారికి, పర్యావరణానికి హితంగా ఉండాలేగానీ హాని కలిగించే విధంగా ఉంటే పూజా ఫలితం ఉం డదని పెద్దలు చెప్పే ఉవాచ.దైవారాధనకు పరిశుభ్రత, క్రమశిక్షణ ప్రథమ నియమాలని మరువరాదు. మరో వైపు నదీ స్నానాలు ఆచరిం చిన భక్తులు విడిచిన దుస్తులను ఎక్కడికక్కడ స్నానఘట్టాలపై వదిలి వేయడంతో అపరిశుభ్రం నెలకొంటుంది. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో అన్ని దేవతామూర్తుల ఆలయాలు ఉన్నప్పటికి నిత్య పర్యవేక్షణ లేకపోవడంతో అపారిశుధ్యం నెలకొం టుంది. కార్పొరేషన్, మునిసిపల్ అధికారులు, పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నప్పటికి అధ్వా నంగానే ఉంటుంది. ఎందుకంటే భక్తులు నదీ స్నానం ముగించు కుని తమ వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలతో పాటు, విడిచిన దుస్తు లు చెత్తబుట్టలలో వేయకుండా ఎక్కడికక్కడ వదిలివే స్తున్నారు. దీంతో ఇబ్బందులెదుర వుతున్నాయి.రాజమ హేంద్రవరం నగర ప్రజానీకం గోదావరి నీటికే మంచి నీటిగా వినియోగిస్తారు. ప్రస్తుతం కలుషితమైన ఆ నీటిని తాగి చాలా మంది టైఫాయిడ్ తదితర జ్వరాలతో ఆసుప త్రుల చుట్టూ తిరుగుతున్నారు. మరో వైపు మెట్లపై అడ్డంగా దీపాలు పెడుతున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గోదావరి పుష్క రాలు,శివరాత్రి పర్వదినాలతో పా టు కార్తీకమా సం నెలరోజులే కాదు.ప్రతి నిత్యం వేలాది మంది గోదావరి నదీ స్నాన మాచరించడానికి వస్తుంటారు.అటువంటి క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.



కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో రేవుపై వ్యర్థాలు



మీకు మేమున్నాం రక్షణగా..

రాజమహేంద్రవరంసిటీ, నవం బ రు 25 (ఆంధ్రజ్యోతి): మీకు మేము న్నాం రక్షణగాం..కష్టం వస్తే మాతో చెప్పండి మేం చూసుకుంటాం.. అం టూ సోమ వారం మహిళా రక్షక్ టీమ్ కోటగుమ్మం నుంచి మెయిన్‌రోడ్ మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు ర్యాలీ, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.స్త్రీ హింస వ్యతిరేక అంతర్జాతీ య దినోత్సవం సందర్భంగా మహి ళల కోసం అవగాహన ర్యాలీ చేశారు. ఎస్పీ నరసింహకిషోర్ మాట్లా డుతూ మహిళలపై జరుగుతున్న హిం సను అణచడానికి మేమున్నాం, మహి ళల రక్షణకు శక్తివంతమైన చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పడానికే అవగాహన ర్యాలీ,ఫుట్‌పెట్రోలింగ్ నిర్వ హించడం జరిగిందన్నారు.



సమస్యలు వింటున్న కలెక్టర్ ప్రశాంతి

144 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం సిటీ నంబరు 25(ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్ లో నిర్వహిం చిన పీజీఆర్ఎస్‌లో 144 అర్జీలను కలెక్టర్ పి.ప్రశాంతి,జిల్లా అధికారులు స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 నుం చి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా స మస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆన్‌లై న్‌లో అర్జీలపై డీఆర్వో ప్రతి రోజు మానిట ర్ చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 5న నిర్వహించనున్న ఉభయ గోదావరి ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి మండలాల వారిగా పోలింగ్ లో పాల్గొనే టీచర్ల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ నరసింహ కిషోర్ 29 అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జేసీ చిన్నరాముడు,డీఆర్వో సీతారామమూర్తి, సీపీవో ఎల్.అప్పల కొండ, జిల్లా సహకార అధికారి శ్రీరాములు, జిల్లా వ్యవసాయా ధికారి ఎస్ మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్‌బి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో 14 రకాల టెస్టులు

ఎన్‌క్యూఏఎస్ అధికారి నవీన

సీతానగరం,నవంబర్ 25 : ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో 14 రకాల టెస్టులు అందుబా టులో ఉన్నాయని నేషనల్ క్వాలిటి అష్యూ రెన్స్ స్టాండర్స్ పర్యవేక్షణాధికారి డా.నవీన తెలిపారు.రఘుదేవపురం-2 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందంతో కలిసి ఈ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, వాటి నిర్వహణ వర్చువల్‌గా పరిశీలించారు. ఏఏఎమ్‌లో 14 రకాల టెస్టులు, 105 రకాలు మందులు ఉచితంగా అందుబా టులో ఉన్నాయన్నారు.వీటిని ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ క్యూఏఎస్ నుంచి వారం రోజుల్లో రఘుదేవ పురం -2 కేంద్రానికి ధ్రువీకరణ పత్రం వస్తుం దని తెలిపారు.ఈ క్యాక్రమంలో వైద్యులు డా. చైతన్య,డా.ఎన్ రాజు ఎంపీ హెచ్‌ఈవో సబ్బా రాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

వచ్చే నెల రెండో వారం సైన్స్ మ్యూజియం ప్రారంభం



సైన్స్ మ్యూజియం పరిశీలిస్తున్న కలెక్టర్

రాజమహేంద్రవరం, నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి) : బొమ్మూరులో నిర్మించిన విజ్ఞాన కేం ద్రం (సైన్స్ మ్యూజియం) జిల్లాకు ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సైన్స్ మ్యూజియంను సోమవారం సాయం త్రం పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంచుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేపట్టడానికి ఒక కేంద్ర బిం దువుగా, ఉపయుక్తంగా ఉంటుందని తెలి పారు. డిసెంబరు నాలుగో వారంలో ఈ కేం ద్రాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తు న్నామన్నారు.ఆమె వెంట ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.సునత్యరేఖ, తహశీల్దార్ పి.సురేష్‌కుమార్, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, పీఆర్ ఆర్‌డీ కె. ఆర్మ్‌స్ట్రాంగ్, ఫీల్డ్ ఆఫీసర్ వై.దుర్గేష్, టెక్నికల్ అసిస్టెంట్ అజయ్ తదితరులు ఉన్నారు.

యంత్రం.. కుతంత్రం!



నాడు వైసీపీ కార్యకర్తలే కర్షకులు

- దారి తప్పిన సబ్సిడీ పథకం
- ప్రతి మండలానికి యంత్రాలు
- జిల్లాలో రూ.50 కోట్లు ఖర్చు
- రైతులకు అందనంత దూరం
- వైసీపీ పెద్దలకే మేలు
- నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం
- చెల్లని సీహెచ్‌సీల మాట
- చోద్యం చూస్తున్న అధికారులు

రాజానగరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గత సర్కారు ఒకటి తలిస్తే స్థానిక నాయ కులు మరొకటి తలిచారు..ఎవరో బయటి వారికి ఇస్తే ఏం లాభం ఉంటుందని నాడు వైసీపీ నాయకులకు ఇచ్చేశారు. నేడు రైతులకు అందు బాటులో లేకుండా చేసేశారు. ఇంతకీ ఇచ్చిం దేమిటంటే.. గత ప్రభుత్వం సంస్కరణ పేరుతో వ్యక్తిగతంగా కాకుండా డాక్టర్ వైఎస్సార్ యం త్ర సేవా కేంద్రాలు (సీహెచ్‌సీ)ల ద్వారా రైతు సంఘాలకు యంత్ర పరికరాలు ఇచ్చేలా నిర్ణ యించింది. అనుకున్న విధంగా యంత్ర పరిక రాలు ఇచ్చింది. అయితే ఆ పథకం అమలే నీరు గారిపోయింది. నేడు ఎప్పటి లాగే రైతులు అద్దె యంత్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి తెచ్చింది.

రైతులకు అందని యంత్రాలు

అన్నదాతల సౌకర్యార్థం గత ప్రభుత్వం రాయితీపై దుక్కులు దున్నడం మొదలుకుని వరి కోతలు, నూర్పిళ్లు పూర్తి చేసుకునే యంత్ర పరికరాలను అందుబాటులోకి తెచ్చింది.సబ్సిడీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ట్రాక్టర్లు, హార్వె స్టర్లు, వరి కోత యంత్రాలు కేటాయిం చింది. అయితే నాడు వైసీపీ నాయకులకే కేటాయిం చడంతో అవి సామాన్య రైతులకు అం దకుండా పోతున్నాయి. రైతులకు ఉత్పాదక వ్యయం తగ్గించాలన్న లక్ష్యంతో యంత్ర పరిక రాలు అందుబాటులోకి తెచ్చినట్టు గత వైసీపీ ప్రభు త్వం గొప్పలు చెప్పినప్పటికి క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి అందివచ్చే వరకు రైతులు కంటిమీద కునుకు లేకుండా కాలం వెళ్లదీస్తున్నాడు. ఓ వైపు సాగునీటి కొరత, మరో వైపు పెరుగుతున్న ఎరువులు, పురుగుమందుల ధరలకు తోడు వ్యవసాయ కార్మికుల కొరతతో కొన్నేళ్లుగా సాగు మరింత భారంగా మారుతోంది. వీటికి తోడు వరి కోతల సమయంలో చోటు చేసుకుంటున్న ప్రకృతి విపత్తులు రైతులను కుం గదీస్తున్నాయి.

సీహెచ్‌సీల పర్యవేక్షణ కరువు

గత ప్రభుత్వం సంస్కరణ పేరుతో వ్యక్తిగ తంగా కాకుండా డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు (సీహెచ్‌సీ)ల ద్వారా రైతు సం ఘాలకు యంత్ర పరికరాలు ఇచ్చేలా నిర్ణయిం చింది.సుమారుగా రూ.25 లక్షల నుంచి రూ.10 లక్షలు విలువైన యంత్ర పరికరాలకు 50 శాతం రాయితీ కల్పించింది. యూనిట్ ఖర్చులో 10 శాతం మేర సంఘ సభ్యులు భరించాల్సి ఉండగా మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా అందించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలోని ఒక్క రాజానగరం మండలంలో 26 గ్రూపులు ఏర్పాటు చేయగా 44 యూనిట్లు అందించారు. వీటిలో 22 ట్రాక్టర్లు, మిగిలిన యంత్రాలు 22 ఉన్నాయి. వీటితో పాటు ఒక్కోటి రూ.25 లక్షలు విలువ చేసే 2 వరి కోత యంత్రాలు మంజూరు చేశారు. అంటే ఒక్క మండలంలోనే సుమారు రూ.2 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టి యంత్రాలను అందించారు. అం టే జిల్లాలో మొత్తంగా 18 మండలాలు ఉన్నా యి.ఈ లెక్కన సుమారు రూ.40 కోట్ల వరకూ ఖర్చుచేసినట్టు సమాచారం. 50 శాతం సబ్సిడీ అంటే రూ.20 కోట్లు అనమాట. యం త్రాలను రైతు భరోసా కేంద్రాల్లోని సీహెచ్‌సీల ద్వారా అవసరమైన రైతులకు అద్దె ప్రాతిప దికన సమకూర్చాల్సి ఉంది.సదరు యంత్ర పరికరాలు కేటాయింపులో అప్పటి ఎమ్మెల్యేలు చెప్పిన వైసీపీ నేతలు, కార్యకర్తలకే పరికరాలు కట్టబె ట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఎవరికి అందుబాటులో ఉండడంలేదు.

నీరుగారుతోన్న సబ్సిడీ లక్ష్యం

సాగు రైతులకు ప్రభుత్వ సబ్సిడీతో కూడిన యంత్ర పరికరాలు పేరుకు సంఘాలకే ఇచ్చినా వాటిలో అత్యధిక శాతం పలుకుబడి కలిగిన ఆయా సంఘాల్లోని ఒకరిద్దరి పర్యవేక్షణలోకి వెళ్లిపోయాయన్న విమర్శలు ఉన్నాయి. యం త్రాల నిర్వహణను వీరంతా వ్యాపార దృష్టితో నిర్వహిస్తుండడంతో ప్రభుత లక్ష్యం నీరుగారు తోంది. పేద రైతులు ప్రైవేటు యంంత్రాలకు అధిక ధర చెల్లించాల్సి వస్తోంది. అద్దె ప్రాతి పదికన ఏ ఒక్క రైతన్న కోతకోయించుకోలేక పోవడమే సీహెచ్‌సీల వైఫల్యానికి నిదర్శనం. ఇదే పరిస్థితి జిల్లా వ్యాప్తంగా నెలకొందని పలు వురు రైతు సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. అప్పటి అధికార పార్టీ నాయకులు సూచించిన సంఘాలకే యంత్రాలను అప్పగించడం వల్ల వారు చెప్పిందే వేదం అన్నట్టుగా తయారైం దన్న ఆరోపణలూ లేకపోలేదు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి యాంత్రీకరణ లక్ష్యం నెర వేర్చే దిశగా సబ్సిడీపై ఇచ్చిన యంత్రాలను వెనక్కు తీసుకోవాలని లేదంటే కూటమి ప్రభు త్వం రైతులకు వ్యక్తిగతంగా రాయితీపై పరికరా లిచ్చి ఆదుకోవాలని కర్షకులు కోరుతున్నారు.

డిజిటల్ అరెస్ట్ చేసి కోటి కొట్టేశారు..

పెద్దాపురం గోలివారి వీధిలోని కొండలరావు అనే వ్యక్తిని ఈ ఏడాది ఆగస్టులో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ కేటుగాళ్లు భయపెట్టారు. అతడి నుంచి బ్యాంక్ అకౌంట్, యూపీఐ ద్వారా దశలవారీగా రూ.1కోటి 16 లక్షల 24 వేల 382 దోచేశారు. ఈడీ, సీబీఐ, ఆర్‌బీఐ, పోలీస్ అధికారులమని చెప్పి అతడిని భయభ్రాంతులకు గురిచేశారు. డిజిటల్ అరెస్ట్ అంటే భయపడి అతడు వారు చెప్పిన అకౌంట్‌కు డబ్బులు జమచేశాడు. ఇంకా డబ్బులు కావాలని వేధించడంతో విషయం తెలిసిన అతడి కుమారుడు సైబర్ మోసానికి గురైనట్లు గ్రహించి పోలీస్‌స్టేషన్‌లో సెప్టెంబరు 25న ఫిర్యాదు చేశారు.

ట్రేడింగ్ కంపెనీ పేరున రూ.28.30 లక్షలు..

కొవ్వూరుకు చెందిన జూనియర్ కాంట్రాక్టు లెక్చరర్ కండాల వెంకట ద్వారకా శ్రీనివాస్ షేర్‌మార్కెట్ వ్యాపారం చేస్తుంటాడు. రాజమహేంద్రవరానికి చెందిన మోతీలాల్ ఆశ్వాల్ ట్రేడింగ్ కంపెనీ ద్వారా లావాదేవీలు చేస్తుంటాడు. ఇదిలా ఉండగా ఇన్‌స్టాగ్రామ్‌లో అతనికి ఒక లింక్ వచ్చింది. అతను ట్రేడింగ్ చేసే కంపెనీ పేరున లింక్ ఉంది. ఈ మేరకు శ్రీనివాస్ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన యాప్‌నకు దఫదఫాలుగా రూ.28.30 లక్షలు జమచేశాడు. చివరికి అది నకిలీదని తేలడంతో లబోదిబోమన్నారు. పట్టణ పోలీసులను ఆశ్రయించగా సైబర్‌క్రైమ్‌గా కేసునమోదు చేశారు.

మిషన్ తక్కువకు వస్తుందని..భర్తకు తెలియకుండా

కొవ్వూరు పట్టణానికి చెందిన గుల్లపూడి సుప్రియ వద్ద ఫేస్‌బుక్ అకౌంట్‌లో మహిళల జాకెట్లు కుట్టే ఎంబ్రాయిడరీ కుట్టుమిషన్ తక్కువ ధరకు విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటన చూసింది. కుట్టుమిషన్ తీసుకోవడం ద్వారా కుటుంబానికి ఆసరాగా ఉంటుందని భావించి భర్తకు తెలియకుండా ప్రకటనలో ఉన్న నెంబరుకు ఫోన్ చేసింది. అవతలి వ్యక్తి సూచించిన విధంగా రూ.3లక్షల సొమ్మును రెండు దఫాలుగా న్యూఢిల్లీకి చెందిన అకౌంట్ నెంబరుకు 2024, జూన్ 25న జమ చేసింది. సొమ్ము చెల్లించిన అనంతరం ఫోన్ స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించింది.

వైద్యుడి నుంచి లాగేశారు..

రాజమహేంద్రవరానికి చెందిన ఒక వైద్యుడు.. నిత్యం బిజీగా ఉంటాడు.. ఆయనకు ఇటీవల ఒక ఫోన్ వచ్చింది..మీకు ఢిల్లీ నుంచి ఒక పార్శిల్ వచ్చింది.. ఆ పార్శిల్‌లో కొకైన్.. హెరాయిన్ ఉన్నాయి.. మేం ఇంటెలిజెన్స్ పోలీసులం అంటూ అవతలి నుంచి ఒక వ్యక్తి లైవ్‌లోకి వచ్చాడు.. వెనుక చూస్తే పోలీస్‌స్టేషన్ సెటప్ ఉంది.. 24 గంటలు మీరు ఎక్కడికి వెళ్లకూడదు.. ఎవరితోనూ మాట్లాడకూడదు.. ఫోన్‌లు చేయకూడదు.. అలా చేస్తే లోకల్ పోలీసులు వస్తారని భయపెట్టి సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు చేశారు.. అతని నుంచి పెద్ద మొత్తంలో లాగేశారు.



'హలో నేను సీబీఐ అధికారిని మీకు విదేశాల నుంచి ఓ పార్సిల్ వచ్చింది. అందులో నిషేధిత డ్రగ్స్ ఉన్నాయి. మీపై కేసు నమోదైంది..' అంటూ ఓ వ్యక్తికి వీడియోకాల్ వచ్చింది. అటువైపు చూస్తే పోలీస్ ఉన్నతాధికారిలా ఉన్నారు. వెనుక సెటప్ అంతా పోలీస్‌స్టేషన్‌లా ఉంది. తీరా చూస్తే ఎఫ్ఐఆర్ నమోదైంది అంటున్నారు.. ఏం చేయాలో తెలియడంలేదు. ఒక్కసారిగా మైండ్ బ్లాంక్ అయింది. 'మీపై నమోదైన ఎఫ్ఐఆర్ కాపీ ఇదిగో..' అంటూ అటువైపునుంచి మీకు దాన్ని వాట్సాప్ చేస్తారు. అందులో మీకు సంబంధించిన అన్ని వివరాలు పొందుపరిచి ఉంటాయి. దీంతో ఇంకా టెన్షన్.. 'ఇది దేశభద్రతకు ముప్పువాటిల్లే కేసు అని, ఈ కేసులో అరెస్టు అవడం తప్పదని, బెయిల్ రావడం కూడా అతికష్టమని బెదిరిస్తాడు.. డిజిటల్ అరెస్టు చేస్తున్నాం.. అంటాడు..' దీంతో భయాందోళనకు గురైన బాధితుడు మెల్లగా అతడి ట్రాప్‌లోకి వెళ్లి అతడు ఏం చెప్తే అది చేస్తాడు. తన యూపీఐ ఐడీ, ఓటీపీ చెప్పేవరకూ వెళ్తుంది పరిస్థితి. ఇలా డిజిటల్ అరెస్ట్ పేరుతో మీ అకౌంట్‌లో డబ్బులు మొత్తం ఖాళీ చేస్తారు.. ఇదొక ఫేక్ కాల్ అని.. అదొక ఫేక్ ఎఫ్ఐఆర్ అని.. ఇది సైబర్ నేరమని మీకు తెలిసేలోపు మీరు మోసపోతారు. డిజిటల్ అరెస్టు పేరుతో ఇటీవల ఇలాంటి మోసాలు ఎక్కువయ్యాయి. మన ఉమ్మడి జిల్లాలో కరప, పి.గన్నవరం, రాజమహేంద్రవరంల్లో ఈ తరహా మోసాలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో సైబర్ నేరాలపై అప్రమత్తం చేస్తూ ప్రత్యేక కథనం..

(కాకినాడ/అమలాపురం/రాజమహేంద్రవరంసిటీ/శంఖవరం/కొవ్వూరు, ఆంధ్రజ్యోతి)

- ఉమ్మడి జిల్లాను వణికిస్తోన్న సైబర్ నేరాలు
- డిజిటల్ అరెస్ట్‌ల పేరుతో పెరిగిన బెదిరింపులు
- ఒక్క ఫోన్ 'కాల్'తో కొల్లగొట్టేస్తున్నారు
- పెద్దాపురం, కరప, పి.గన్నవరంలో ఘటనలు
- నకిలీ వాట్సాప్ డీపీలతోనూ మోసాలు
- ఫోన్ల ద్వారా వలవేసి లక్షల్లో గుంజుడు
- రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను సైబర్ నేరాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇటీవల సైబర్ నేరాలు నిత్యకృత్యమైపోయాయి. పోలీసు యూనిఫాం వేసుకుని వెనుక పోలీస్‌స్టేషన్ సెటప్‌తో ఫోన్లు చేసి బెదిరిస్తూ అందిన కాడికి గుంజేస్తున్నారు. వాట్సాప్ వీడియోకాల్స్ చేస్తూ ఎదుటి వ్యక్తి ఆధార్‌కార్డు నెంబర్, ఇంటి చిరునామా, ఇతర వివరాలు పక్కాగా చెబుతూ నిజమేనని భ్రమపడేలా బెదిరించేస్తున్నారు. కొన్ని గంటల్లో ఇంటికి వచ్చి అరెస్ట్ చేస్తామంటూ బెంబేలెత్తించేస్తున్నారు. ఇలా ఒకరు కాదు.. ఇద్దరు కాదు..భారీసంఖ్యలో జిల్లాలో అనేకమందిని భయపెట్టి వేలు.. లక్షలు.. కోట్లు.. కొల్లగొట్టేస్తున్నారు. ఈ మోసగాళ్ల బారినపడి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల దగ్గర నుంచి విద్యార్థులు, వ్యాపారులు, రైతులు, ఇతర అమాయకులు మోసపోతున్నారు. నేరగాళ్ల మాటలకు భయపడి అప్పటికప్పుడు ఫోన్‌పే, గూగుల్ పేల ద్వారా డబ్బులు ముట్టజెబుతున్నారు. తాజాగా ఉమ్మడి జిల్లాలో రాజమహేంద్రవరం, కరప, పి.గన్నవరం మండలాల్లో రెండు రోజుల వ్యవధిలో ఒకే వ్యక్తి సైబర్ నేరాలకు పాల్పడి డబ్బులు గుంజడం పెరిగిపోతున్న నేరాలను కళ్లకు కడుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో కలెక్టర్ల ఫొటోలను వాట్సాప్ డీపీగా పెట్టి డబ్బులు అడుగుతున్న కేసులూ నమోదయ్యాయి.

రోజుకో మోసం..

ఒకప్పుడు నగరాలకే పరిమితమైన సైబర్ నేరగాళ్ల మోసాలు ఇప్పుడు పట్టణాలు, గ్రామాలకు సైతం విస్తరించాయి.జనాలను నిలువుదోపిడీ చేసేస్తున్నాయి. నగరాలతో పోల్చితే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను పోలీస్ అరెస్ట్‌ల పేరుతో బెదిరిస్తే కాసులు రాలతాయనే ఆలోచనతో సైబర్ నేరగాళ్లు బరితెగించేస్తున్నారు. గతంలో సైబర్ నేరాలు కేవలం ఫోన్లలో ఫొటోల మార్పిడి, మహిళలకు ఫోన్లలో వేధింపులు, గిఫ్ట్‌ల పేరుతో ఫోన్లు చేసి డబ్బులు అడగడం, ఫోన్లకు లింకులు పంపి ఓపెన్ చేయగానే బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు మాయం చేసే ఘటనలు ఉండేవి. కానీ గడచిన రెండేళ్లగా సైబర్ నేర గాళ్లు రూటుమార్చి కోట్లలో డబ్బులు కొల్లగొట్టేస్తున్నారు. నెలకు పది సైబర్ నేరాలు నమోదైతే అందులో 8 కేసులు వీడియోకాల్స్ చేస్తూ ఫలానా నేరం మీపై నమోదైంది.అరెస్ట్ చేయడానికి వస్తున్నాం అనే బెదిరింపు ఫోన్‌కాల్స్‌తో డబ్బులు గుంజిన కేసులే.

మచ్చుకు కొన్ని కేసులు

ఈ ఏడాది అక్టోబరులో పెద్దాపురంలో ఓ భూస్వామికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి మీపై ఈడీ, సీబీఐ కేసులున్నాయి. అరెస్ట్‌కు అనుమతి వచ్చింది అని బెదిరింపులు వీడియోకాల్స్ వచ్చాయి. అరెస్ట్ చేయకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ నెలరోజుల వ్యవధిలో రూ.1.16కోట్లు గుంజేశారు.తాజాగా కాకినాడ జిల్లా కరప మండలంలో ఓ ప్రైవేటు ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు వీడియోకాల్ చేసి బెదిరించారు. పోలీసు డ్రెస్, వెనుక కటకటాలు కనిపించేలా చేసి అరెస్ట్‌కు వస్తున్నామంటూ రూ.25వేలు పిండేశారు. ఆ తర్వాత రోజే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరంలో వైద్య విద్య చదువుతున్న ఓ విద్యార్థిని తండ్రికి ఫోన్ చేసి డబ్బులు గుంజడానికి ప్రయత్నించారు. తీరా సదరు వ్యక్తి ఎదురుతిరగడంతో తోకముడిచారు. 2022, సెప్టెంబర్‌లో అప్పటి కలెక్టర్ కృతికాశుక్లా ఫొటోను వాట్సాప్ డీపీగా పెట్టుకున్న సైబర్ నేరగాళ్లు పలువురు జిల్లా అధికారులకు మెసేజ్ చేశారు. కలెక్టర్ డీపీగా ఉన్న ఫోన్ నెంబర్‌కు అర్జెంట్‌గా డబ్బులు పంపాలని కోరారు. కొందరు అధికారులు నిజమేననుకుని డబ్బులు పంపారు. ఆ తర్వాత నేరుగా కలెక్టర్‌కు విషయం చెప్పగా అది సైబర్ నేరగాళ్ల పనిగా తేలింది. దీంతో కలెక్టర్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు యూపీనెంబర్‌గా గుర్తించారు. నిందితులు కూడా అక్కడివారేనని తేల్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే ఆర్.మహేష్‌కుమార్ పేరుతో కూడా కొందరు అధికారులకు వాట్సాప్ సందేశాలను సైబర్ నేరగాళ్లు పంపించారు. ఈ ఏడాది సెప్టెంబరులో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ డీపీతో జిల్లాలో కొందరు తహశీల్దార్లకు సైబర్ నేరగాళ్లు అర్జెంట్‌గా తమ వారికి డబ్బులు పంపాలని కోరారు. ఆరా తీస్తే అది కూడా యూపీ నుంచి నేరగాళ్లు ఈ మోసానికి దిగినట్లు తేలింది. అదేనెల గండేపల్లిలో ఓ వ్యక్తి ఫోన్‌కు వచ్చిన లింకు ఓపెన్ చేయగా రూ.2.50లక్షలు బ్యాంకు ఖాతా నుంచి విత్‌డ్రా అయినట్టు మెసేజ్ రావడంతో కంగుతిన్నాడు.

ఎన్నో రకాలుగా మోసాలు

వివిధ రకాల గేమ్ యాప్‌ల నుంచి సైతం డబ్బులు సైబర్ నేరగాళ్లు జనం నుంచి లాగేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో బ్యాంకుల పేరుతో ఫోన్‌లు చేసి ఓటీపీలు తెలుసుకుని లాగేసిన డబ్బు రూ.కోట్లలో ఉంటుంది. లింకులు పంపి అవి తెరవకపోతే ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయని బెదిరించి డబ్బులు ఖాళీ చేసేసిన కేసులు అనేకం. వ్యక్తిగత వివరాలతో లోన్‌యాప్స్ ద్వారా కాల్స్‌చేసి లింక్స్‌ను ఓపెన్ చేయమని కోరడం ద్వారా సదరు వ్యక్తికి సంబంధించిన బ్యాంకు అక్కౌంట్ నుంచి సొమ్ములు స్వాహా చేసే ఘటనలు ఉన్నాయి. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలో ఫేక్ ఐడీలు సృష్టించి వాటిల్లోని కాంటాక్టు లిస్టుకు మెసేజ్‌లు పెట్టి అర్జెంటుగా డబ్బులు వేయాలని కోరుతున్న పరిస్థితులు ఉంటున్నాయి. ఇటీవల లవ్ స్కామ్స్ ఎక్కువయ్యాయి. బాధితులు వేలల్లో ఉంటున్నారు. కానీపోయిన డబ్బులు తిరిగి రావనే కారణంతో ఫిర్యాదు చేయడానికి చాలామంది ముందుకు రావడంలేదు. పెద్దాపురంలో మోసానికి గురైన రైతు ఫిర్యాదుతో పోలీసులు గుజరాత్‌కు వెళ్లి అక్కడ ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి తీసుకువచ్చి జైలుకు పంపారు.

మూడేళ్లుగా కేసులు ఇలా..



ఏడాది	కాకినాడ	తూర్పుగోదావరి	కోనసీమ
2022	54కేసులు	-	37 కేసులు
2023	38కేసులు	103 కేసులు	97 కేసులు
2024	50కేసులు	95 కేసులు	25 కేసులు

సైబర్ నేరాలు.. ఎన్ని రకాలంటే..

నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ మొత్తం 24 రకాలను సైబర్ మోసాలుగా విభజించింది. వీటిలో ఆర్థిక లావీదేవీలతో మాత్రమే సంబంధం ఉన్నవి 15.

- **విషింగ్:** ఫోన్‌కాల్ ద్వారా సైబర్ నేరస్తులు కస్టమర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారం సేకరించడం
- **ఆన్‌లైన్ జాబ్‌ఫ్రాడ్:** నిరుద్యోగులకు ఉద్యోగం పేరుతో నమ్మించి మోసం చేయడం
- **సెక్స్‌టింగ్:** ఫోన్ ద్వారా అసభ్యకర సందేశాలు, న్యూడ్ ఫొటోలు, పోర్న్ వీడియోలు పంపి డబ్బులు డిమాండ్ చేయడం.
- **స్మిషింగ్:** బాధితుడి ఫోన్‌కు తప్పుడు ఫోన్ నెంబర్ నుంచి సందేశం పంపి వారిని ఫోన్‌కాల్‌లోకి వచ్చేలా చేసి మాల్‌వేర్ డౌన్‌లోడ్ అయ్యేలా చేయడం
- **స్విమ్ స్వాప్ స్కామ్:** బాధితుడి ఫోన్ నెంబరుతోనే కొత్త సిమ్‌ను పొంది దాని ద్వారా ఓటీపీ సేకరించి మోసగించడం
- **డెబిట్/క్రెడిట్‌కార్డు:** డెబిట్ లేదా క్రెడిట్ కార్డు అనధికారికంగా ఉపయోగించడం.
- **ఇంపర్సేషన్ అండ్ ఐడెంటిఫికేషన్ టెస్ట్:** ఐడెంటిటీని దొంగిలించడం.. ఎలక్ట్రానిక్ సంతకం, పాస్‌వర్డ్ మోసపూరితంగా మార్చడం
- **ఫిషింగ్:** ఒక వ్యక్తి కస్టమర్ ఐడీ, పిన్, క్రెడిట్‌లేదా డెబిట్‌కార్డు నెంబరు, సీవీవీ నెంబరు మెయిల్స్ ద్వారా దొంగిలించడం
- **స్పామింగ్:** ఈమెయిల్, ఎస్ఎంఎస్,ఎంఎంఎస్‌ల ద్వారా వ్యాపార ప్రకటనల లింక్ పంపిస్తారు. డెబిట్/క్రెడిట్ కార్డుల వివరాలు కోరి డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయ్యేలా చేస్తారు.
- **రాన్‌సమ్‌వేర్:** మీ మొబైల్, కంప్యూటర్‌కు ఒక మాల్‌వేర్‌ను పంపి మీ పరికరాన్ని హాక్ చేసి ఫైళ్లు, సమాచారం తస్కరించి వాటిని వెనక్కి ఇవ్వడానికి డబ్బులు డిమాండ్.
- **డాటా బ్రీచ్:** అనుమతి లేకుండా మన కంప్యూటర్‌లోని డేటా దొంగిలించడం.
- **వెబ్‌సైట్ డీఫేస్‌మెంట్:** ఒక వెబ్‌సైట్‌లోకి సైబర్ దొంగలు చొరబడి దాన్ని స్తంభింపజేస్తారు. వెబ్‌సైట్ డెవలపర్ ప్రమేయ లేకుండానే అభ్యంతరక ఫొటోలు, వీడియోలు, సందేశాలు వంటివి ప్రచురిస్తారు.
- **సైబర్ స్పాటింగ్:** ఒక అధికారిక వెబ్‌సైట్‌లోని డొమైన్ నేమ్‌ను పోలిన మరొక దానితో రిజిస్టరవుతారు.దీనిద్వారా తప్పుదోవ పట్టించి వెబ్‌సైట్‌కి నష్టం కలిగేలా చేస్తారు.
- **ఫార్మింగ్:** మనం ఒక వెబ్‌సైట్‌లోకి వెళ్లాలనుకున్నప్పుడు దాన్ని పోలిన మరో బోగస్ వెబ్‌సైట్‌లోకి తీసుకెళ్లడం.
- **క్రిప్టోజాకింగ్:** క్రిప్టోకరెన్సీల్లో పెట్టుబడులకు కంప్యూటింగ్ వనరులను అనధికారికంగా వినియోగించడం.



అసలు డిజిటల్ అరెస్టే లేదు



ఉమ్మడి జిల్లాలో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు ఎక్కువగా యూపీ, బీహార్ నుంచే ఫోన్ కాల్స్‌చేస్తూ జనాలను భయపెట్టి డబ్బులు గుంజేస్తున్నారు. మీపై నమోదైన కేసుకు డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ భయ పెడుతున్నారు. వాస్తవానికి చట్టంలో ఎక్కడా డిజిటల్ అరెస్ట్ అనే ప్రస్తావనే లేదు. కాకపోతే పోలీసులమని చెప్తే ఎవరైనా భయపడతారనే కారణంతో ఆ పేరుతో మోసాలకు దిగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఎవరైనా వీడియో కాల్స్ చేసి పోలీసు యూనిఫాంలో కనిపించి డిజిటల్ అరెస్ట్ అని భయపెట్టినా ఏమాత్రం భయపడకూడదని పోలీసులు చెబుతున్నారు. ఒకవేళ అలా ఫోన్ చేసి డబ్బులు బెదిరిస్తే ఏస్టేషన్ నుంచి ఫోన్ చేస్తున్నారు? తాము ఉండే స్థానిక పోలీస్‌స్టేషన్ పేరు చెప్పి అక్కడికి రండి అని గదమాయిస్తే సైబర్‌నేరగాళ్ల ఆట కట్టించవచ్చని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలను నియంత్రించాలనే ఉద్దేశంతో ప్రజల్లో పోలీసులు విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నారు.

సైబర్ నేరాలకో స్టేషన్..

రాష్ట్రంలో సైబర్ నేరాలు అంతకంతకూ పెరుగుతుండడంతో కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులను ఛేదించడం కష్టమవుతుండడం, దానికితగ్గ సాంకేతిక పరిజ్ఞానం చాలా మంది పోలీసు సిబ్బందిలో లేకపోవడం కూడా కేసుల్లో పురోగతి కనిపించడం లేదు. పైగా అసలు నేరగాడు ఎక్కడ ఉంటాడో కూడా కనిపెట్టలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో త్వరలో జిల్లాకు ప్రత్యే కంగా సైబర్ పోలీసుస్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. నేరానికి సంబంధించి దొంగలను పట్టుకోవడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సిబ్బందికి అందివ్వబోతోంది. కొత్త జిల్లాల్లో సైబర్ పోలీసు స్టేషన్‌ను అన్ని రకాల పరిపుష్టి చేయనున్నారు.

ఇదే కొంప ముంచుతోంది.. ఇవే కొరి పెట్టుబడులు

ఒక వ్యక్తి అవగాహన లేమి, భయం, తడబాటు, బలహీన వ్యక్తిత్వం, అత్యాశ.. వీటి కారణంగానే సైబర్ నేరగాళ్లకు మోసం చేయడం సులభతరమవుతోంది.

- **అవగాహన లేమి:** ఎవరైనా కొత్త నెంబర్ నుంచి ఫోన్ చేసి మీకు తెలిసిన విషయాలను మిమ్మల్ని నమ్మించేలా చెప్తారు.అనంతరం మీ వ్యక్తిగత సమాచారం లేదా ఓటీపీల్లాంటివి అడుగుతారు. ఇక్కడే మీరు జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకు వాళ్లు ఓటీపీలు అడగరు.
- **తడబాటు :** కొందరికి తడబాటు ఎక్కువ. ఫోన్ వచ్చిన వెంటనే అటువైపు ఎవరు మాట్లాడుతున్నారో చూడరు. అడిగినవి చెప్పేస్తుంటారు. అదే సైబర్ నేరస్తుల పెట్టుబడి. అలా చేయకూడదు.
- **బలహీన వ్యక్తిత్వం:** కొందరికి బలహీన వ్యక్తిత్వం ఉంటుంది. తమతో ప్రేమగా మాట్లాడేవారు లేరని ఫీలవుతూ ఉంటారు. వీరికి ఒక అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి మాట్లాడి పరిచయం పెంచుకుని మోసం చేయొచ్చు. అందువల్ల బలహీన వ్యక్తితం ప్రమాదం.
- **అత్యాశ :** ఇది చాలా ప్రమాదకరం. మీకు గిఫ్ట్ వచ్చిందని, లాటరీ తగిలిందని ఫోన్‌కాల్ లేదా మెసేజ్ వస్తే వీళ్లు ఆగలేరు. ఆ సొమ్ము పొందాలని ఎంతకైనా తెగిస్తారు. అలా రూ.లక్షల్లో పోగొట్టుకుంటున్నారు.
- **భయం:** చాలామంది చిన్నచిన్న తప్పులు చేస్తుంటాం అనే భయం ఉంటుంది. ఈ నేపథ్యంలోనే డిజిటల్ అరెస్టుల పేరుతో వీరు మోసపోతున్నారు.

ఏంటీ లవ్‌స్కామ్!



ఇటీవల యువతతోపాటు మధ్య వయస్కులు, గృహిణులను టార్గెట్ చేసి సైబర్ నేరస్తులు రెచ్చిపోతున్నారు. ట్రాప్ చేసి డబ్బులు లాగేయడమే వారి లక్ష్యం.. 'లవ్‌స్కామ్' పేరు ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తోంది. ఒంటరి మహిళలు, పురుషులు ఈ కేసుల్లో చిక్కుకుంటున్నారు.

డేటింగ్ యాప్స్ : డేటింగ్ యాప్స్ ఈ మధ్య బాగా ప్రాచుర్యం పొందాయి. యువత వీటి మోజులో పడి కొత్తవారితో పరిచయం వైపు పరుగులు పెడుతున్నారు. ఇలా డేటింగ్ యాప్స్ ద్వారా పరిచయమైన అమ్మాయి మొదట్లో ఫోన్ సంభాషణలు జరుగుతాయి. కొన్నాళ్లు నచ్చినట్టు మాట్లాడతారు. ఏదొక అవసరం పేరు చెప్పి డబ్బులు లాగేస్తారు.

మ్యాట్రిమోనీ స్కామ్ : పెళ్లి కాని చాలా మంది యువతీ, యువకులు మ్యాట్రిమోనీ వెబ్‌సైట్‌ల్లో తమ వివరాలు నమోదు చేస్తారు. సైబర్ నేరస్తులు వీరిపై కన్నేస్తున్నారు. వెబ్‌సైట్‌ల్లో వాళ్లు కూడా ఫేక్ ప్రొఫైల్ ద్వారా ఒకరిని పరిచయం చేసుకుని కొన్నాళ్లు ప్రేమగా మాట్లాడతారు. నమ్మించి రూ.లక్షల్లో లాగేస్తారు.

ప్యాకేజ్ స్కామ్ : విదేశాల నుంచి మీతో ఒక వ్యక్తి ప్రేమగా మాట్లాడుతున్నట్టుగా నటిస్తారు. మీకు రూ.కోట్ల విలువైన పార్శిల్ పంపినట్టు కస్టమర్ కేర్ నుంచి ఒక ఫోన్ కాల్ చేయిస్తాడు. దీనికి కస్టమ్స్ క్లియరెన్స్‌కు డబ్బులు కట్టాలని రూ.లక్షల్లో దోచేస్తున్నారు.

హెల్త్ స్కామ్: ఆస్పత్రులు, ఆలయాల వద్ద జరిగే స్కామ్ ఇది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి వ్యాధి త్వరగా నయం కాదు. కానీ కొందరు వీరిని గమనించి ఓ డాక్టర్ వద్దకు తీసుకెళ్తారు. ఆయన ట్రీట్‌మెంట్ పేరుతో పెద్ద మొత్తంలో లాగేస్తాడు.

వీడియో కాల్స్ : అపరచిత వ్యక్తినుంచి ఒక మెసేజ్ వస్తుంది. దానికి మనం రిప్లై ఇస్తే వారి నుంచి సాంత్వన పొందేలా మెసేజ్‌లు వస్తుంటాయి. తర్వాత న్యూడ్ వీడియో కాల్ చేస్తారు. మీ శరీర బలహీనతను ఆసరాగా చేసుకుని మీరు కూడా న్యూడ్‌గా ఉండేలా చేస్తారు. మీ వీడియో రికార్డ్ చేస్తారు. డబ్బులు పంపకపోతే ఆ వీడియో వైరల్ చేస్తామని భయపెడ్తారు.

ఇవి పాటించండి..

- ఒక కొత్త నెంబరు నుంచి ఫోన్ కాల్ లేదా మెసేజ్ వస్తే రెస్పాండ్ కాకండి.
- మీ వ్యక్తిగత వివరాలు ఆధార్, పాన్, బ్యాంకు అకౌంట్, ఏటీఎం,ఏ సమాచారం వంటివి ఎవరికీ షేర్ చేయకండి.
- మీ మొబైల్‌లో కూడా సెక్యూరిటీ సెట్టింగ్స్ జాగ్రత్తగా చూసుకోండి. యాప్స్ డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు పర్మిషన్ ఇచ్చే ముందు జాగ్రత్త వహించండి.
- న్యూడ్ వీడియో కాల్స్ లేదా బెదిరింపు వీడియో కాల్స్ వచ్చినప్పుడు ఎదుటివారికి భయపడకుండా వారిని గట్టిగా ప్రతిఘటించండి.

సైబర్ క్రైమ్‌కు కాల్ 1930

ఏదైనా సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితులు వెంటనే 1930 టోల్‌ఫ్రీకి ఫోన్ చేయాలి. ఇందులో సైబర్ నేరానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలి. దీనిద్వారా స్థానిక పోలీసులు వెంటనే సైబర్ కేసు నమోదు చేస్తారు. మొదటగా ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్ జరగకుండా ఆపే ప్రయత్నం చేస్తారు. ఫోన్ కాల్స్‌లో బెదిరించి డబ్బులు గుంజుతున్న నేరగాళ్లపై పోలీసులు 318(4), బీఎన్ఎస్ 66 ఐటీఏ 2000-2008 చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారు. ఈ కేసు కింద నిందితులకు గరిష్ఠంగా ఏడేళ్లకుపైగా జైలుశిక్ష, జరిమానా విధించవచ్చు.

ఏకాదశ రుద్రుల దర్శనానికి తరలివచ్చిన భక్తజనం

బస్సుల్లో మూడు వేల మంది భక్తుల రాక


గంగలకుర్రు అగ్రహారంలో శివకేశవులను దర్శించుకుంటున్న భక్తులు

అంబాజీపేట, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ఆఖరి సోమవారం, మాస శివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. ఏకాదశ రుద్రులను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కొవ్వూరు, తాడేపల్లిగూడెం, రావులపాలెం, తణుకు తదితర డిపోల నుంచి 20బస్సుల్లో 2000మంది, ఇతర ప్రాంతాల నుంచి వెయ్యి మందికిపైగా ఏకాదశ రుద్రుల స్వామివార్ల దర్శనానికి వచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు అగ్రహారం, గంగలకుర్రు, మొసలపల్లి, కె.పెదపూడి, ఇరుసుమండ, పుల్లేటికుర్రు, వ్యాఘ్రేశ్వరం, వక్కలంక, ముక్కామల, అమలాపురం మండలం పాలగుమ్మి, అయినవిల్లి మండలం నేదునూరు గ్రామాల్లోని వివిధ రూపాల్లో ఉన్న శివున్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఒకే రోజున ఏకాదశ రుద్రులను దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పేర్కొన్నారు. భక్తులకు ఆయా గ్రామాల్లో ప్రసాదాలు, బాదంపాలు అందించారు.

మట్టి పార్థివ లింగాలకు లక్ష బిల్వార్చన

ఆరికరేవులలో ఆధ్యాత్మిక కార్యక్రమం


ఆరికరేవులలో మట్టి ఉమా పార్థివేశ్వర శివలింగాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

బిక్కవోలు, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఆరికరేవుల గ్రామంలోని శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి సోమవారం సందర్భంగా 54మట్టి పార్థివ లింగాలకు ఘనంగా లక్ష బిల్వార్చన, అభిషేకాలు జరిపారు. ముందుగా పార్థివ లింగాలను, విశ్వేశ్వర స్వామిలకు గ్రామోత్సవం జరిపారు. అనంతరం ఆలయంలో అర్చకులు స్వామి, అమ్మవార్లకు లక్ష బిల్వార్చన, మహిళలతో సామూహిక లక్ష కుంకుమార్చనలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తొండాపు సూర్యనారాయణరెడ్డి లత దంపతులు, సర్పంచ్ రెడ్డి నాగవేణికుమారి, సభ్యులు ఇందల వీరబాబు, రెడ్డి శ్రీను, నాగదేవర సత్తిబాబు, కొర్ల భజనశ్రీను తదితరులు పాల్గొన్నారు. బిక్కవోలులో ప్రాచీన గోలింగేశ్వరస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. స్వామికి లక్ష బిల్వార్చన, పార్వతి అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరిపారు. కొంకుదురు బుడతలమామిడి వద్ద త్రిముఖలింగేశ్వరస్వామి ఆలయం, ఊలపల్లి అగస్త్యేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.


బిక్కవోలులో లక్ష బిల్వాలతో గోలింగేశ్వరుడు

గుడిమెళ్లంక విచ్చేసిన భారతీ మహాస్వామి

శివాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన


గుడిమెళ్లంకలో శివాలయ పునర్నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న విధుశేఖరభారతీ మహాస్వామి

మలికిపురం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం గుడిమెళ్లంక గ్రామంలో శృంగేరీ పీఠాధిపతి విధుశేఖరభారతీమహాస్వామి శివాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, నాయకులకు ఆయన దర్శనభాగ్యం కల్పించారు. వారితో పాటు భక్తులు కూడా ఆయన్ను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం సాయంత్రం వేద సభ నిర్వహించారు. నియోజకవర్గం నాలుగు మూలల నుంచి గుడిమెళ్లంక గ్రామంలో ఉన్న భారతీమహాస్వామిని చూసేందుకు తరలివచ్చారు. లక్కవరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం, భోజన ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో శంకరమఠం పీఠాధిపతి మంగళంపల్లి సాయిరామ్, శంకరమఠం సీఈవో మంగళంపల్లి కార్తీక్‌శర్మ శంకరమఠంలో ఇంతటి గొప్ప దైవ కార్యక్రమాలు జరగడానికి కారకులైన సుబ్రహ్మణ్యశర్మను పలువురు అభినందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట రామరెడ్డి

ప్రాథమిక స్థాయిలో అభ్యసన సామర్థ్యాలపై దృష్టి సారించాలి

దివాన్‌చెరువు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి వెంకటరామరెడ్డి పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం మండలం కొండగుంటూరులో ఎఫ్ఎల్ఎన్ మూడో దశ శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏఎంవో రామరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఆరు రోజులు శిక్షణ ఇస్తామన్నారు. జిల్లాల వారీగా... కాకినాడ నుంచి 90 మంది, కోనసీమ నుంచి 90 మంది, తూర్పు గోదావరి నుంచి 70 మంది హాజరవుతున్నారన్నారు. కీ రిసోర్స్‌పర్సన్‌గా కె.మహేశ వ్యవహరిస్తున్నారు.



ఉప్పాడ వద్ద ఎగసిపడుతున్న కెరటాలు

ఉప్పాడ తీరంలో ఎగసిపడుతున్న అలలు

కొత్తపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కాకినాడ జిల్లా ఉప్పాడ తీరంలో సముద్ర కెరటాలు ఎగసిపడుతున్నాయి. సోమవారం మధ్యాహ్నం నుంచి ఈదురుగాలులు తీవ్రత ఎక్కువగా ఉండడంతో అలలు ఒడ్డుకు దూసుకొస్తున్నాయి. ఈదురుగాలులకు సముద్రం ఉప్పొంగుతోంది. కొత్తపట్నం నుంచి నేమాం సరిహద్దు వరకు బీచ్ రోడ్డుపైకి రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. ఆ మార్గంలో ప్రయాణించేందుకు ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రయాణికులను కొత్తపల్లి పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు.



సత్యదేవుని దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

రత్నగిరి... భక్తజనసిరి

» కార్తీక మాసం చివరి సోమవారం సత్యదేవుని దర్శనానికి పోటెత్తిన భక్తులు » ఒక్క రోజు రూ.కోటి ఆదాయం

అన్నవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం చివరి సోమవారానికి తోడు దశమి పర్వదినం కావడంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధికి భక్తులు పోటెత్తారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని తెల్లవారుజామున ఒంటి గంట నుంచి వ్రతాలు, రెండు గంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభించారు. ఈవో రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్... సీసీ టీవీల ద్వారా క్యూలైన్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి పలు సూచనలిస్తూ, భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు. స్వామివారి ప్రత్యేక దర్శనానికి రెండు గంటలు, ఉచిత దర్శనానికి మూడు గంటలు పట్టింది. సుమారు 90వేల మంది భక్తులు స్వామిని దర్శించుకోగా 10,500 జంటలు వ్రతాలు ఆచరించారు. వివిధ విభాగాల ద్వారా సుమారు కోటి రూపాయల ఆదాయం సమకూరింది. అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి సోమవారం ముగ్గురు దాతలు విరాళాలు సమర్పించారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం కుతుకులూరుకు చెందిన తేతల శ్రీనివాసరెడ్డి రూ.లక్ష, ఏలూరు జిల్లా మండవిల్లికి చెందిన మానుకొండ నాగేశ్వరరావు రూ.1,00,116 ప్రొటోకాల్ సూపరింటెండెంట్ బలువు సత్యశ్రీనివాస్‌కు అందజేశారు. దాతలను స్వామివారి ప్రత్యేకదర్శనం చేయించి ప్రసాదాలు అందజేశారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన డి.వెంకటశ్రీను, వెంకట సూర్యనారాయణ సంయుక్తంగా రూ.1,00,116 అన్నదానం విభాగం సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్‌కు అందజేశారు.



సూపరింటెండెంట్ సత్యశ్రీనివాస్‌కు విరాళం అందజేస్తున్న నాగేశ్వరరావు



సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్‌కు విరాళం అందజేస్తున్న వెంకటశ్రీను, సూర్యనారాయణ



సూపరింటెండెంట్ సత్యశ్రీనివాస్‌కు విరాళం అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

అన్నవరం దేవస్థానం ఈవోగా త్రినాథరావు



అన్నవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానం ఈవోగా వేండ్ర త్రినాథరావును నియమిస్తూ దేవదాయ శాఖ కమిషనరు సత్యనారాయణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఈవోగా వున్న కె.రామచంద్రమోహన్ దేవదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనరుగా పనిచేస్తుండడంతో పని భారం తగ్గించాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. అన్నవరం ఈవోగా గతంలో మూడేళ్ల పనిచేసిన అనుభవం త్రినాథరావుకు ఉండడంతో దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆయన్ను ప్రతిపాదించారు. ప్రస్తుతం సింహాచలం దేవస్థానం ఈవోగా కొనసాగుతున్న ఆయనకు అన్నవరం దేవస్థానం బాధ్యతలను అదనంగా అప్పగించారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

అన్నవరం దేవస్థానం సీఆర్వో విభాగ సూపరింటెండెంట్‌గా కృష్ణప్రసాద్‌ను బదిలీ చేస్తూ ఈవో రామచంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. సుబ్రహ్మణ్యానికి అన్నదానం బాధ్యతలు అప్పగించారు.



కోడిని చుట్టుముట్టిన కొండ చిలువ

చేబ్రోలులో కొండచిలువ కలకలం

గొల్లప్రోలు రూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోనిరథంబాట సమీపంలో ఎర్రబంద చెరువు వద్ద కొండ చిలువ రెండు రోజులుగా కలకలం సృష్టిస్తోంది. సోమవారం చెరువు వద్ద కోడిని చుట్టుముట్టి ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో సమీపంలోని రైతులు అప్రమత్తమై ఆ ప్రాంత పరిసరాల్లో తిరుగుతున్న విద్యార్థినీ, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. కొండచిలువను పట్టుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు రేపు స్క్రీనింగ్ పరీక్ష

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న ఉమ్మడి తూర్పు గోదావరి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పరిధిలోని అభ్యర్థులకు బుధవారం స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ సంచాలకురాలు కేఎన్ జ్యోతి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాల సమీపంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డుతో ఉదయం పది గంటలకు బీసీ స్టడీ సర్కిల్ వద్దకు రావాలన్నారు.

లైంగిక వేధింపులతో వివాహిత ఆత్మహత్య

ద్రాక్షారామ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపులతో మనస్థాపం చెందిన ఓ వివాహిత ఉరి వేసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వేగాయమ్మపేటకు చెందిన వివాహిత గుత్తుల రమ్యశ్రీ (24)ను ఆమె ఇంటి సమీపంలో ఉన్న మేడిశెట్టి దుర్గాప్రసాద్ లైంగిక వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో మనస్థానం చెందిన రమ్యశ్రీ సోమవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ ఎం.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



డంప్‌లో ఉంచిన లోడింగ్ యంత్రాలు

లోడింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం

» తరచూ డీజిల్ లేదనే సాకుతో నామమాత్రంగా ఇసుక విక్రయాలు » ప్రభుత్వ ఆదాయానికి గండి » పట్టించుకోని అధికారులు

ఎటపాక, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలోని గుండాల డంప్-1లో లోడింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం కారణంగా ఇసుక అమ్మకాలు మందకొడిగా సాగుతున్నాయి. ఇటీవల లోడింగ్ ఏజెన్సీ ఇసుక విక్రయాలకు సహకరించట్లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నారు. యంత్రాల్లో డీజిల్ కొరత అంటూ తరచూ నామమాత్రంగానే లోడింగ్ చేస్తున్నారు. దాంతో ఇసుక కోసం వస్తున్న లబ్ధిదారులు గంటల కొద్దీ వేచి ఉండి లోడింగ్ చేసుకోకుండానే తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గుండాల డంప్-1లో ఇసుక లోడింగ్ ఏజెన్సీ కాంట్రాక్టు దక్కించుకున్న వారు ఇటీవల ఇదే తీరుని అనుసరిస్తున్నారు. దాంతో ఇసుక విక్రయాలు అనుకున్నంత స్థాయిలో జరగట్లేదు. సుదూర ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ఇసుక కోసం ఇక్కడకు వస్తే దొరకట్లేదు. దాంతో ఇసుక అవసరమున్న వారు బ్లాక్ మార్కెట్‌లో ట్రాక్టర్ లోడ్‌ని రూ.3వేల నుంచి రూ.3,500 వెచ్చించి కొనుగోలు చేసుకుంటున్నారు. కాంట్రాక్టరు నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఉచిత ఇసుక పాలసీ అభాసుపాలవుతోంది. ఈ పథకం సక్రమంగా అమలు కావట్లేదన్న వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. అధికారుల దృష్టికి ఈ విషయం వెళ్లినా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. మరోవైపు లోడింగ్ ఏజెన్సీ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి పడుతోంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లోడింగ్ ఏజెన్సీని మార్చాలని స్థానికులతో పాటు టీడీపీ కార్యకర్తలు కోరుతున్నారు.

ఈ విషయమై తహసీల్దారు కారం సుబ్బారావును వివరణ కోరగా... లోడింగ్ ఏజెన్సీ ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని... వారిని పిలిచి మందలించినట్టు వివరించారు. మరోమారు ఇలా వ్యవహరిస్తే ఉన్నతాధికారుల ఆదేశాలతో చర్యలు తీసుకుంటామని చెప్పారు.



దీపాల సంబరంలో భాగంగా కార్తీక దీపం వెలిగిస్తున్న ఈవో సౌజన్య

కరపలో ఘనంగా దీపాల సంబరం



కరప, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కరపలో సోమవారం రాత్రి కార్తీక దీపాల సంబరం ఘనంగా జరిగింది. పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ సంస్థానం కార్యనిర్వహణాధికారిణి సౌజన్య కార్తీక దామోదరునికి పూజలు చేసి దీపోత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు తరలివచ్చి భక్తితో దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. టీడీపీ నేత కోటగిరి మహేంద్రబాబు స్వామివారిని దర్శించుకుని కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు. కూరాడలో కూడా కార్తీక దీపాల సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ తోట సునీత, ఏఎస్ఐ సూరిబాబు, ఇతర సిబ్బంది అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ బూరా రామ్‌భైరవ, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి క్రీడల్లో ఏకలవ్య పాఠశాల విద్యార్థుల ప్రతిభ

జాతీయ స్థాయి పోటీలకు 15 మంది ఎంపిక

వై.రామవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరిలో ఈనెల 21, 22 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో వై.రామవరం మండలం పి.యర్రగొండ ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-19లో బాక్సింగ్, బ్యాడ్మింటన్, షార్ట్‌పుట్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, డిస్కత్రోల్లో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ బూరా రామ్‌భైరవ తెలిపారు. 39 మంది విద్యార్థులు పాల్గొనగా 18 మంది పతకాలు గెల్చుకున్నారని చెప్పారు. వీరిలో 15 మంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులతో పాటు వారికి తర్ఫీదు ఇచ్చిన పీఈటీలు ప్రశాంత్‌కృష్ణ, ప్రసాద్, సాగర్‌లను ప్రిన్సిపాల్ అభినందించారు.



పొలమూరులో యాత్రను ప్రారంభిస్తున్న అయ్యప్ప మాలధారులు

శబరిమలైకు సైకిల్‌పై....

ముగ్గురు అయ్యప్ప దీక్షాధారుల యాత్ర

అనపర్తి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు ఎన్టీఆర్ కాలనీకి చెందిన ముగ్గురు స్వాములు శబరిమలైకు సైకిల్ యాత్ర చేపట్టారు. చిట్టూరి నాగమణికంఠ, వానపల్లి సూర్య జనార్దన్, మల్లెల వీరబాబు శబరిమలైకు సైకిల్‌పై వెళ్లాలని సంకల్పించారు. సోమవారం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి యాత్రను ప్రారంభించారు. పలువురు అయ్యప్ప దీక్షాధారులు సంఘీభావం తెలుపుతూ వారికి వీడ్కోలు పలికారు. సుమారు 1,400 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణం చేసి స్వామి సన్నిధిలో ఇరుముడులు సమర్పించనున్నారు.



స్వాధీనం చేసుకున్న గంజాయి, నిందితులను చూపిస్తున్న కిర్లంపూడి ఎస్ఐ

163 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు అరెస్టు... 14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు

కిర్లంపూడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమవరం గ్రామ జాతీయ రహదారిపై ఒక వాహనంలో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా రాజమహేంద్రవరం వైపు వెళ్లే దారిలో మహేంద్ర గూడ్స్‌లో గంజాయి తరలిస్తుండడాన్ని కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్, పోలీసు సిబ్బంది గుర్తించారు. ఆ వాహనాన్ని తనిఖీ చేయగా నాలుగు బస్తాల్లో 163 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ గంజాయిని ఏజెన్సీ నుంచి చెన్నై తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. తమిళనాడుకు చెందిన రంగస్వామి సత్యానందం, నవమని గురుస్వామిలను అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి ప్రత్తిపాడు కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ చెప్పారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ శివనాగబాబు

కుమారుడిని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా...

స్కూటీని ఢీకొన్న వ్యాన్... తండ్రి అక్కడికక్కడే మృతి

గండేపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్కూటీని ఎదురుగా వచ్చిన వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం కాకినాడ జిల్లా గండేపల్లి మండలం రామేశ్వరంపేటలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన తాటిపాక గంగరాజు (28) తన భార్య, పిల్లలతో రంగంపేట గ్రామంలోని కోళ్ల ఫారంలో నివాసముంటున్నాడు. కుమారుడు అనిల్‌కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో సోమవారం ఆనూరు హాస్పిటల్‌కు స్కూటీపై తీసుకుని వెళ్తుండగా రామేశ్వరంపేట వద్ద ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొంది. గంగరాజు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు అనిల్ కాలుకి గాయమైంది. గంగరాజు భార్య సునీత ఫిర్యాదు మేరకు గండేపల్లి ఎస్ఐ యూవీ శివనాగబాబు కేసు నమోదు చేశారు. ఆయన ప్రమాద స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు.

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి

భద్రాద్రికి విశాఖ కార్పొరేటర్ పాదయాత్ర

» సీఎం చంద్రబాబు కోసం రాములోరికి మొక్కు » రాజానగరం చేరుకున్న యాత్ర



రాజానగరంలో స్వాగతం పలుకుతున్న అభిమానులు

రాజానగరం, నవంబరు 25 : చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు నుంచి సత్యశీలుడుగా బయటకు వచ్చి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తే కాలినడకన భద్రాచలం వచ్చి రాములోరికి మొక్కు చెల్లించుకుంటానంటూ విశాఖ 69వ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన పాదయాత్ర సోమవారం రాజానగరం చేరుకుంది. స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి రాక్షస పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేశారని, అప్పుడు భద్రాద్రి రామయ్య వద్దకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నానని, దీనిలో భాగంగా ఈ నెల 20న విశాఖపట్నంలోని తుంగలం రామాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించానని చెప్పారు. విశాఖ నుంచి భద్రాచలం సుమారు 420 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర చేపట్టి భద్రాద్రి రామయ్యకు మొక్కు తీర్చుకుంటానన్నారు. దారిపొడవునా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలకడం తనకు మర్చిపోలేని అనుభూతినిస్తుందన్నారు. కాగా రాజానగరంలో ఆయనకు స్వాగతం పలికిన వారిలో మునసా అప్పారావు, ముప్పిడి నాగేశ్వరరావు, యలమంచిలి వీరబాబు, పితాని సత్యనారాయణ, నీలపాల ముత్యాలు, దొమ్మేటి అప్పారావు తదితరులున్నారు.

సదనం విద్యార్థినుల సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



వైశ్య సదనం విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసు

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వైశ్య సేవా సదనం విద్యార్థినుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. స్థానిక 22వ డివిజన్ పర్యటనలో భాగంగా వైశ్య సదనం సందర్శించి విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగితెలుసుకున్నారు. సదనం అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినుల భద్రతకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మీ భద్రత-మా బాధ్యత కార్యక్రమం ద్వారా మహిళల రక్షణకు తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమం సత్ఫలితాలిచ్చిం దని తెలిపారు. కార్యక్రమంలో మాటూరి రంగారావు, శెట్టి జగదీష్, మాటూరి సిద్ధార్థ, మద్ది నారాయణరావు, తక్షశిల పూర్ణచంద్రరావు, గ్రంధి రాజా, నల్లం ఆనంద్, టి.నారాయణ, పైండా రవి, వికాస్, బత్తుల శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మధు డిమాండ్



ఇళ్ల స్థలాల కోసం పేర్లు నమోదు చేస్తున్న మధు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పట్టణాల్లో పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు. సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సింహాచలనగర్, హుకుంపేట తదితర ప్రాంతాల్లో పేదల నుంచి ఇళ్ల స్థలాలకు పేర్లు నమోదు కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎంపీ భరత్‌రామ్ ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపాలని కోరారు. గత ప్రభుత్వం 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని చెప్పినప్పటికీ పేదలు వాటికి సుముఖత చూపలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లే అవుట్లను మార్పు చేసి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కె.లావణ్య, నగర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

ఓం నమశ్శివాయ!

» భక్తుల కార్తీకమాస పుణ్య స్నానాలు
» దీప, స్వయంపాక దానాలు
» భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు
» ముగిసిన కార్తీక సోమవారాలు



పుష్కరఘాట్ వద్ద భక్తుల కార్తీక పుణ్య స్నానాలు

రాజానగరం/దివాన్‌చెరువు/రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా శివాలయాలు పంచాక్షరీ మంత్రంతో మార్మోగాయి. పలు గ్రామాల్లో ఆలయాలు భక్తుల రద్దీతో కిక్కిరిశాయి. భక్తులు బ్రహ్మముహూర్త సమయానికి అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని, ఓం నమశ్శివాయం, హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామ స్మరణలతో ఆలయ ప్రదక్షిణలు చేశారు. మండలంలోని తూర్పుగోనగూడెం, కానవరం, పల్లకడియం, నరేంద్రపురం, నందరాడ, వెలుగుబంద, చక్రద్వారబంధం, తోకాడ, దివాన్‌చెరువు, సంపత్‌నగరం, పాతతుంగపాడు తదితర గ్రామాల్లోని శివాలయాలు వేకువఝాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. అభిషేకాలు, అర్చనలు నిర్వహించుకుని, ధాత్రీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణాలలో మహిళలు దీపాలను వెలిగించారు. స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు జరిగాయి. శివ దర్శనం అనంతరం పురోహితులకు కొందరు భక్తులు ఉసిరి, సాలగ్రామ, దీప దానాలు చేశారు. పలువురు భక్తులు పగలంతా ఉపవాసం చేసి నక్షత్రదర్శనం అనంతరం దీపాలను వెలిగించుకుని ఆ తర్వాత భోజనాలు చేశారు. పలు ఆలయాల వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అన్నప్రసాదం స్వీకరించారు. సంధ్యా సమయంలో ఆలయ ప్రాంగణాల్లో ఆకాశ దీపాలు వెలిగించారు. దీనిలో భాగంగా రాజానగరంలోని శ్రీరాజరాజేశ్వరి సమేత రాజలింగేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శివయ్యకు సూర్యారావుపేట గ్రామానికి చెందిన అడబాల దుర్గారావు సమర్పించిన పలు రకాల మధుర ఫలాలను ఆలయ అర్చకులు కొడమంచిలి శ్రీనివాసరావు స్వామివారి అలంకరించారు.



రాజానగరం శివాలయంలో స్వామివారు

ఘనంగా కార్తీక దీపోత్సవం

రాజమహేందర్రవరం కల్చరల్ నవంబర్25 (ఆంధ్రజ్యోతి): కోటగుమ్మం పుష్కరఘాట్, శివుడి విగ్రహం వద్ద సోమవారం కార్తీక మాస దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో షేక్ సుభానీ వలి, ఆదిరెడ్డి దివాకర్, ఆదిరెడ్డి అరుణ, సూర్యప్రకాష్‌రావు, రాజా శ్రీకాంత్ ఆధ్వర్యంలో 12ఏళ్లుగా దీపోత్సవం నిర్వహిస్తున్నారు. ఈఏడాది కూడా అలాగే నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ మాజీ ఛైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామసుబ్రహ్మణ్యం, ఇయ్యపు మాధవ్, జెట్టి వరుణ్,షేక్ చాన్‌బాషా పాల్గొన్నారు.

నరసన్న సన్నిధిలో దీపోత్సం

కోరుకొండ, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): చారిత్రాత్మక కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో కార్తీక మాస దీపోత్సవం, అన్నసమారాధన సోమవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఏపీఆర్ చౌదరి, అడపా సుధీర్‌కుమార్ నిర్వహించినట్టు సేవాకమిటీ అధ్యక్షుడు తనకాల నాగేశ్వరరావు పేర్కొన్నారు.గొనగూడెం సర్పంచ్ రొంగల శ్రీనివాసు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మల్లేపల్లి శ్రీనివాసు ఆర్థిక సాయం అందించారు. సోమవారం రాత్రి ఉప్పలపాటి వీరాస్వామి దంపతులు, బీశెట్టి గణపతి దంపతులు స్వామి వారి దీపోత్సవం జరిపారు.



రాజానగరంలో మధుర ఫలాల అలంకరణలో స్వామివారు

ఫిబ్రవరి 6 నుంచి ఏఐవైఎఫ్ రాష్ట్ర సభలు

రాష్ట్రాధ్యక్షుడు రాజేంద్రబాబు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీల్లో శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. పాలకవర్గాల విధానాల వల్ల దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని, యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. రాష్ట్రంలో తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగభృతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి, జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్, నితీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మైక్ అండ్ లైటింగ్ ఓనర్స్ కార్యవర్గం



సర్వసభ్య సమావేశ దృశ్యం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబర్ 25(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం మైక్ అండ్ లైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. నెహ్రూ నగర్ షాదీఖానాలో సోమవారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ప్రెసిడెంట్‌గా గుల్లిపల్లి వెంకటేశ్వరరావు, సెక్రటరీగా పొట్నూరి వసంతకుమార్, కోశాధికారిగా జెవర రామారావు, నూతన గౌరవ అధ్యక్షులుగా బొట్ల సూర్యారావు ఎన్నిక య్యారు. 4వ సారి అధ్య క్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వెంకటేశ్వరరావును అభినందించారు.

మానవ అక్రమ రవాణా అరికట్టాలి

డీఎల్ఎస్ఏ కార్యదర్శి ప్రకాష్‌బాబు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అనేక మంది మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీలకు గురవుతున్నారని, వీరిని కాపాడేందుకు పనిచేసే బృందాలు చాలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌బాబు మాట్లాడుతూ బాధితులను కాపాడేందుకు వివిధ ప్రభుత్వశాఖలు తీసుకోవాల్సిన చర్యలు, అటువంటి బాధితులకు అందుబాటులో ఉన్న న్యాయసేవల గురించి వివరించారు. ఐజేఎం ప్రోగ్రాం పార్టనర్ ఎం.జేసుదాసు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐజేఎం సభ్యులు, రెవెన్యూ, పోలీసు శాఖ, లేబర్ శాఖ అధికారులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరస్వామికి లక్షపత్రి పూజ

అనపర్తి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పీరా రామచం ద్రపురంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లక్షపత్రి పూజ నిర్వహించారు. గణపతి హోమంతో ప్రారంభించిన ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

29న జీజీయులో ఐడీఈ బూత్ క్యాంప్

రాజానగరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ(జీజీయు)లో 29, 30 తేదీల్లో ఇన్నోవేషన్, డిజైన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(ఐడీఈ) బూత్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జీజీయు ఉపకులపతి యు.చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా ఐడీఈ బూత్ క్యాంప్ ఉపాధ్యాయులకు ఇన్నోవేషన్, ఇంక్యూబేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సంబంధిత మౌలిక శిక్షణ, అవగాహన కల్పించడానికి రూపొందించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నోడల్ సెంటర్‌గా జీజీయును గుర్తించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఛత్తీస్‌ఘడ్, ఒడిసా, ఇతర రాష్ట్రాల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొంటారన్నారు.

కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో పూర్వ వైభవం

కడియం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని ఆపార్టీ నాయకులు తెలిపారు. బుర్రిలంకలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. దీనికి జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోతా శారద పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని రూరల్ కోఆర్డినేటర్ తాడాల కొండ్రాజు తెలిపారు. కార్యక్రమంలో జేటీ రామారావు, షేక్ జయలలిత, కే.లీలావతి, ఏ.వెంకటేశ్వరరావు, పీఎస్ఎన్ రాజు, కొత్తపల్లి సత్యనారాయణమూర్తి, పాటంశెట్టి చిన్ననాయుడు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై విద్యార్థులకు డిజిటల్ క్విజ్



పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కడియం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ప్రజలను ఏకతాటిపై నడిపించే గ్రంథం రాజ్యాంగమని జిల్లా విద్యాశాఖ అధికారి కే.వాసుదేవ రావు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణ కడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగంపై డిజిటల్ క్విజ్ నిర్వహించారు. ఈ పోటీల్లో తొమ్మిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం రామకృష్ణంరాజు క్విజ్ పోటీలను ప్రారంభించారు. విజేతలుగా వి.లావణ్య, ఎ.సంతోషిణి ప్రథమ స్థానం కాగా, సీహెచ్‌వీడీ మణికంఠ, కేవీఎల్ స్పందన ద్వితీయస్థానం, ఏ.భార్గవి, ఎస్. జ్యోతి ప్రసన్న తృతీయస్థానాలు పొందారు. విజేతలకు నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో గొల్లపల్లి సత్యనారాయణ, ఎంఈవో వై.నాగేశ్వరావు, ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసరావు, పి.వెంకటదుర్గ, సువర్ణవేణిలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆటల పోటీలు

సీతానగరం: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సోమవారం సీతానగరంలోని పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు కన్నూరి సతీష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు వకృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుంచి 45 మంది విద్యార్థులు పాల్గొన్నా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీడీ సింహా ద్రి, శంకర్‌రావు, ఏడి ప్రసాద్, శ్రీలక్ష్మి ఎంవీవీ ప్రసాద్, రాజేష్, బ్రహ్మాజీ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అం దించారు. బాలుర రన్నింగ్‌లో ఎ.మధునాగసాయి, టి.సూర్యకిరణ్, జి.హర్షవర్ధన్ విజేతలుగా నిలిచారు. బాలకల విభాగంలో పి.బాల శ్రీదుర్గ, ఎం.పాప, డి.రమ్య భారతి నిలిచారు. పాటల పోటీల్లో సీహెచ్ అలేఖ్య, బి.మహేశ్వరి, జి.సునంద, వ్యాస రచన సీహెచ్ తనూజ, సీహెచ్ మహిమ, ప్రభావతి, ఏ.సంధ్య, క్విజ్ పోటీలో జిల్లా పరిషత్ హైస్కూల్ రఘుదేవపురం, కెవీ సాయికిరణ్, టి.హిమవర్షిని, ఎం.బి.కుమార్ వకృత్వ పోటీలో సాయి సత్యగణేష్, ఏ.హారిక, కె. వరుణ్ డిబేట్‌లో టి.జాహ్నవి, ఎంఎన్ లలిత లు విజేతలుగా నిలిచారు.

రంగంపేట: రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించామని ఎంఈవో కె.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం రంగంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత విద్యార్థులకు వ్యాసరచన, పాటలు వంటి పలు పోటీలు నిర్వహించామన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను జిల్లా అధికారులకు పంపించామన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా హైస్కూల్ ఉపాధ్యాయులు రాజేశ్వరి, గణేష్, దుర్గా కల్యాణి, ప్రసాద్ తదితరులు వ్యవహరించారని ఎంఈవో శ్రీనివాసరావు తెలిపారు.



అవగాహన ర్యాలీలో డ్వాక్రా సంఘ సభ్యులు

లింగ వివక్ష తగదు

రాజానగరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): సమాజంలో లింగ వివక్ష లేకుండా స్త్రీ, పురుషలను సమానంగా చూడాలని రాజానగరం సెర్ప్ ఏపీఎం గుమ్మడి సునీత కోరారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లింగ వివక్షపై సోమవారం రాజానగరంలో అవగాహన ర్యాలీ జరిపారు. సచివాలయం -2 నుంచి ప్రారంభమైన ర్యాలీ న్యూకాలనీ మీదుగా చేపట్టారు. కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం గుమ్మడి సునీత, సీసీ నాగార్జున, మైథిలి, వీవోఏలు, డ్వాక్రా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కార్తీక వనసమారాధన



ఉసిరిచెట్టు వద్ద పూజలు చేస్తున్న భక్తులు

గోకవరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణునిపాలెం గ్రామ శివారున సోమవారం కార్తీక వనసమారాధన జరిగింది. గ్రామానికి చెందిన సిద్ధా చంటి, కామరాజు దంపతుల ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన జరిపారు. ఈ సందర్భంగా ఉసిరి చెట్టు వద్ద పలువురు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సహపంక్తి భోజనాలతో సందడి చేశారు.

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

కడియం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): వేమగిరిపాతపేటలో సోమవారం టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు జరిగింది. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి ఆదేశాల మేరకు టీడీపీ వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్ సారథ్యంలో జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు వెలుగుబంటి నాని, చెల్లుబోయిన శ్రీను, గుత్తుల కృష్ణ, యనమదల గోవిందరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో కొప్పిశెట్టి నాగేశ్వరరావు, కాండ్రేగుల సత్తి బాబు, అప్పారి అన్నవరం, సూరపురెడ్డి జానకీరామ్, దంగేటి శ్రావణ్, ఈదుపుగంటి అబ్బాస్, జోగి చక్రవర్తి, పీతల ముత్యాలరావు, గుత్తుల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయంతం చేయండి



ధర్నాను విజయవంతం చేయాలని ప్రచారం చేస్తున్న దృశ్యం

గోకవరం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు చేపట్టనున్న దేశవ్యాప్త మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రైతుకూలీ, గిరి జన సంఘాల కార్యకర్తలు ప్రచారం చేశారు. ముఖ్యమైన కూడళ్ళల్లో ఆయా సంఘాల నాయకులు వంజమ్ జోగారావు, తాటి బుల్లెబ్బాయి తదితరులు మాట్లాడుతూ రైతుల సమస్యలతో పాటు, కార్మికవర్గం, వృత్తి సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అన్ని జిల్లా కేంద్రాల్లో మహాధర్నా చేపడుతున్నామన్నారు. పోలవరం నిర్వాసితుల ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రాధాన్యం ఇవ్వండి

సీతానగరం, నవంబర్ 25(ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు ప్రాధాన్యం ఇవ్వాలని గోపిశెట్టి అచ్చారావు, సీహెచ్ నాగరాజు ఎంపీడీఓను కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చీపురుపల్లి రోడ్డు పరిస్థితి, విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అచ్చారావు మాట్లాడుతూ చినకొండేపూడి నుంచి చీపురుపల్లి వెళ్ళే రహదారిలో భారీ గోతులు పడ్డాయన్నారు. జగనన్న కాలనీకి వెళ్ళే దారిలో విద్యుత్ స్తంభాలు రోడ్డు మీదకు ఒరిగిపోయి వున్నాయన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇస్తున్న చీపురుపల్లి గ్రామస్తులు

నానో ఎరువుల వాడకంతో పంటలకు ప్రయోజనాలెన్నో



నానో ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం రూరల్ నవంబరు 25(ఆంధ్రజ్యోతి): ఇఫ్కో నానో ఎరువుల వాడకంతో పంటలకు అనేక ప్రయోజనాలు వున్నాయని ఇఫ్కో జనరల్ మేనేజరు జి.శ్యాంప్రసాద్‌బాబు అన్నారు. తొర్రేడు పీఏసీఎస్ ఆవరణలో సంఘం పర్సన్ ఇన్‌చార్జి ఉమా పార్వతి అధ్యక్షతన సంఘ సభ్యులకు నానో ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూమి దెబ్బతినడంతోపాటు రైతుకు ఖర్చు కూడా పెరుగుతుందన్నారు. రైతులకు సులభతరంగా పిచికారి కోసం డ్రోన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సీఈవో కెవివి సత్యనారాయణ, మార్క్‌ఫెడ్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ సీజ్... పలు ట్రాక్టర్లకు ఫైన్‌లు

సీతానగరం, నవంబర్ 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతానగరం, పురుషోత్తపట్నం ఏటిగట్టు రోడ్డుపై ట్రాక్టర్ల రికార్డులను మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.రామ్ నారాయణ్ సోమవారం తనిఖీ చేశారు. సింగవరం వద్ద ట్రాక్టరు తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్లు నడుపుతున్న మూడు వాహనా లకు ఫైన్ వేశారు. ట్యాక్స్ కట్టని ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని మిగిలిన ఏడు వాహనాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో నగదు చెల్లించుకోవచ్చునని ఆయన తెలిపారు.



హర హర మహాదేవ

శివయ్యా.. చూడయ్యా.. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా భక్తజనం పోటెత్తారు.. రాజమహేంద్రవరం కోటిలింగాల ఘాట్, పుష్కరఘాట్, సరస్వతి ఘాట్, గౌతమి ఘాట్, కొవ్వూరు గోష్పాదక్షేత్రం, ధవళేశ్వరం రామపాదాల రేవు తదితర రేవులు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజాము నుంచే గోదావరి ఘాట్లకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.. గోదావరిలో పుణ్యస్నానాలు చేశారు.. లక్షలాదిగా తరలివచ్చిన భక్తజనం గోదావరిలో స్నానాలు చేసి ఓం నమఃశివాయ అంటూ కార్తీక దీపాలు వదిలారు..అనంతరం ఆలయాలకు వెళ్లారు. దీనిలో భాగంగా ఆలయాలు తెల్లవారుజాము నుంచే మధ్యాహ్నం వరకూ భక్తులతో నిండిపోయాయి.. ఆలయాల్లోనూ కార్తీక దీపాలు పెట్టి చల్లంగ చూడు స్వామి అంటూ వేడుకున్నారు.. శివయ్యకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. చివరి సోమవారం సందర్భంగా ఆలయాల్లో అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తజనం తరలివచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు.



రంగంపేటలో ఇలా..





అమ్మా.. నీకు నేనున్నా: తల్లికి గోదావరి స్నానం చేయిస్తున్న కుమార్తె

భయపడకు..నేనున్నా..



నీకు నేను.. నాకు నువ్వు : భార్యను పట్టుకుని కార్తీక దీపం వదలమంటున్న భర్త

హుకుంపేట కార్యదర్శి ఎవరు?

- గతంలో రాజశేఖర్ సస్పెన్షన్
- రఘుదేవపురంలో నిధుల దుర్వినియోగం ఆరోపణ
- ఎఫ్ఏసీగా కాశీవిశ్వనాథ్
- కోర్టు ఆర్డరుతో వచ్చి రాజశేఖర్ జాయినింగ్
- అయోమయంలో సిబ్బంది

రాజమహేంద్రవరంరూరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి):హుకుంపేట పంచాయతీ కార్యదర్శి ఎవరో తెలియని పరిస్థితి. సీతానగరం మండలం రఘుదేవపురం పంచాయతీలో పనిచేస్తున్న సమయంలో రూ.15,83,281 నిధులు దుర్వినియోగం చేశారన్న అభియోగంపై హుకుంపేట పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌ను విధుల నుంచి తొలగించి పంచాయతీరాజ్ కమీషనర్‌కు సరెండర్ చేస్తూ నవంబరు 2న జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో బొమ్మూరు పంచాయతీ కార్యదర్శి కాశీవిశ్వనాథ్‌కు నవంబరు 15న ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగిస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ వరకు బాగానే ఉంది. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా పంచాయతీరాజ్ కార్యాలయానికి సరెండర్ చేసే అధికారం జిల్లా అధికారులకు లేదంటూ గ్రేడ్-1 కార్యదర్శి రాజశేఖర్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై రాజశేఖర్‌కు అనుకూలంగా కోర్టు తీర్పుఇచ్చింది. కోర్టు ఆర్డరు కాపీతో జిల్లా పంచాయతీ అధికారి ప్రొసీడింగ్స్ లేకుండానే హుకుంపేట పంచాయతీ కార్యాలయంలో విధుల్లో చేరారు.దీంతో హుకుంపేట పంచాయతీ కార్యదర్శి ఎవరనేది సందిగ్ధంలో ఉంది. దీనిపై రూరల్ ఎంపీడీవో శ్రీనివాసరావును వివరణ కోరగా కోర్టు ఆర్డరు ఉన్నా డీపీవో నుంచి జాయినింగ్ ప్రొసీడింగ్స్ ఉంటేనే విధుల్లో చేరాలని స్పష్టం చేశారు. దీంతో పంచాయతీ కార్యదర్శి రాజశేఖరా లేక ఎఫ్ఏసీ కాశీవిశ్వనాథా తెలియక సిబ్బంది,గ్రామస్తులుతలలు పట్టుకుంటున్నారు.

నేడు శృంగేరి పీఠాధిపతి రాజమహేంద్రవరం రాక

రాజమహేంద్రవరం కల్చరల్ నవంబర్ 25(ఆంధ్రజ్యోతి): ధర్మయాత్రలో భాగంగా శృంగేరి జగద్గురువు విధుశేఖర భారతి మహాస్వామి ఈ నెల 26,27,28,29 తేదీల్లో రాజమహేంద్రవరం విచ్చేస్తున్నట్టు కన్వీనర్లు విశ్వనాథం బాస్కరరామ్,మద్దూరి శివ సుబ్బారావు సోమవారం తెలిపారు. గోదావరి గట్టున ఉన్న శ్రీ శృంగేరి శంకర మఠం, త్యాగరామనారాయణ దాస సేవా సమితి ప్రాంగణాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారు వేలూరి బాలాజీ,వేదుల శేషగిరి వరప్రసాద్,గౌతమీ నేత్రాలయ సీఈవో వి.విజయ్‌కుమార్,వక్కలంక శ్రీరామచంద్రమూర్తి, మద్దూరి శివరామ శశిభూషణ్,డాక్టర్ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు

కలెక్టర్ ప్రశాంతి హెచ్చరిక

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విద్యార్థులు ఫీజు చెల్లించలేదనే కారణంతో తరగతుల నుంచి పంపడం, హాల్ టిక్కెట్లు ఇవ్వకపోవడం, పరీక్షలు, ప్రాక్టికల్స్ పరీక్షలు రాయనివ్వకుండా చేస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు సంబంధించి 2024-25 విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. వీటి ప్రకారం జిల్లాలోని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్రభుత్వం నుంచి ఉపకార వేతనంకు అర్హత కల్గిన విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయకుండా వ్యవహరించాలన్నారు.

పుణ్యమా.. పాపమా!?



కొవ్వూరులో మెట్లపైనే దీపాలు.. పక్కనే మెట్లపై వదిలేసిన అరటిపండ్లు

గోదారంతా వ్యర్థాలమయం

- కలుషితమవుతున్న మహానది
- విడిచిన దుస్తులు అందులోకే
- గోదావరిలోకే ప్లాస్టిక్ కవర్లు
- నూనె సీసాలు అక్కడే
- అరటి పండ్లు..ఆకులు
- మారని భక్తజనం తీరు
- పారిశుధ్య సిబ్బందికి ఇక్కట్లు
- రాజమహేంద్రవరంలో జ్వరాలు



పుష్కరఘాట్ వద్ద గోదావరిలో దిగి చెత్త తీస్తున్న పారిశుధ్య కార్మికుడు

రాజమహేంద్రవరం/కొవ్వూరు,నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి) : కార్తీక మాసం కావడంతో పుణ్యం కోసం వేలాదిగా భక్తజనం గోదావరి స్నానాలు చేస్తున్నారు.. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో వేలాది భక్తజనం తరలి వచ్చారు. అయితే పుణ్యస్నానాలు సరే..భక్తులు అవగాహన లేక అక్కడ చేసే పనులతో పాపాన్ని మూటగట్టుకుంటున్నారు.పూజల పేరిట నదులు, పర్యావరణాన్ని కలుషితం చేయడం మహాపాపమని హైందవ ధర్మం చెబుతోంది. ప్రస్తుతం భక్తులు అదే చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా రాజమహేంద్రవరంలో కోటిలింగాలఘాట్, పుష్కరఘాట్, సర స్వతి ఘాట్, గౌతమి ఘాట్, ధవళేశ్వరంలో రామపాదాల రేవు, కొవ్వూరులో గోష్పాదక్షేత్రం,తీపర్రు తదితర ప్రాంతాల్లో గోదావరి రేవులు ఉన్నాయి. ఈ రేవులను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. కార్తీక మాసం సందర్భంగా ఆయా ఘాట్ల వద్ద ప్రతి రోజూ వేలాది మంది భక్తజనం కార్తీక దీపాలు విడిచిపెడుతున్నారు. పూజలు చేస్తూ ప్రమిదలు, అగరవత్తులు, అరటి పండ్లు తదితర పూజా సామగ్రిని అక్కడే వదిలి వేయడం లేదా ఆ నీటిలో పడేయడం చేస్తున్నారు. దుస్తులు, దీక్షాధారులు తమ మాలలను కూడా నీటిలోకి విసిరేస్తున్నారు.దీని వల్ల నీటి వనరులు కలుషితం అవుతున్నాయి.నూనె, షాంపూ, సబ్బు వంటివి నీటిలోని జీవరాశులకు హాని చేస్తున్నాయి.నీటిలో స్నానాలకు వెళుతున్న వారికి ప్రమిదలు, గాజులు, కొబ్బరి చిప్పల పెంకులు గుచ్చుకొని గాయపడుతున్నారు.పూజా సామగ్రిని వినియోగించిన తర్వాత ఒడ్డున,మెట్లపై వ్యర్థాలుగా వదిలేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఏదేమైనా ప్రార్థనలు, పూజలు వంటివి ఎదుటి వారికి, పర్యావరణానికి హితంగా ఉండాలేగానీ హాని కలిగించే విధంగా ఉంటే పూజా ఫలితం ఉండదని పెద్దలు చెప్పే ఉవాచ.దైవారాధనకు పరిశుభ్రత, క్రమశిక్షణ ప్రథమ నియమాలని మరువరాదు. మరో వైపు నదీ స్నానాలు ఆచరించిన భక్తులు విడిచిన దుస్తులను ఎక్కడికక్కడ స్నానఘట్టాలపై వదిలి వేయడంతో అపరిశుభ్రం నెలకొంటుంది. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో అన్ని దేవతామూర్తుల ఆలయాలు ఉన్నప్పటికి నిత్య పర్యవేక్షణ లేకపోవడంతో అపారిశుధ్యం నెలకొంటుంది. కార్పొరేషన్, మునిసిపల్ అధికారులు, పారిశుధ్య నిర్వహణ చేపడుతున్నప్పటికి అధ్వానంగానే ఉంటుంది. ఎందుకంటే భక్తులు నదీ స్నానం ముగించుకుని తమ వెంట తెచ్చుకున్న ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలతో పాటు, విడిచిన దుస్తు లు చెత్తబుట్టలలో వేయకుండా ఎక్కడికక్కడ వదిలివేస్తున్నారు. దీంతో ఇబ్బందులెదురవుతున్నాయి.రాజమ హేంద్రవరం నగర ప్రజానీకం గోదావరి నీటికే మంచి నీటిగా వినియోగిస్తారు. ప్రస్తుతం కలుషితమైన ఆ నీటిని తాగి చాలా మంది టైఫాయిడ్ తదితర జ్వరాలతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. మరో వైపు మెట్లపై అడ్డంగా దీపాలు పెడుతున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గోదావరి పుష్కరాలు,శివరాత్రి పర్వదినాలతో పా టు కార్తీకమాసం నెలరోజులే కాదు.ప్రతి నిత్యం వేలాది మంది గోదావరి నదీ స్నాన మాచరించడానికి వస్తుంటారు.అటువంటి క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.



కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో రేవుపై వ్యర్థాలు

మీకు మేమున్నాం రక్షణగా..



రాజమహేంద్రవరంసిటీ, నవం బ రు 25 (ఆంధ్రజ్యోతి): మీకు మేము న్నాం రక్షణగాం..కష్టం వస్తే మాతో చెప్పండి మేం చూసుకుంటాం.. అం టూ సోమవారం మహిళా రక్షక్ టీమ్ కోటగుమ్మం నుంచి మెయిన్‌రోడ్ మీదుగా కోటిపల్లి బస్టాండ్ వరకు ర్యాలీ, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.స్త్రీ హింస వ్యతిరేక అంతర్జాతీ య దినోత్సవం సందర్భంగా మహి ళల కోసం అవగాహన ర్యాలీ చేశారు. ఎస్పీ నరసింహకిషోర్ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అణచడానికి మేమున్నాం, మహిళల రక్షణకు శక్తివంతమైన చర్యలు తీసుకుంటున్నాం అని చెప్పడానికే అవగాహన ర్యాలీ,ఫుట్‌పెట్రోలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.



సమస్యలు వింటున్న కలెక్టర్ ప్రశాంతి

144 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం సిటీ నంబరు 25(ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్ లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 144 అర్జీలను కలెక్టర్ పి.ప్రశాంతి,జిల్లా అధికారులు స్వీకరించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆన్‌లైన్‌లో అర్జీలపై డీఆర్‌వో ప్రతి రోజు మానిటర్ చేయాలని ఆదేశించారు. డిసెంబర్ 5న నిర్వహించనున్న ఉభయ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి మండలాల వారిగా పోలింగ్‌లో పాల్గొనే టీచర్ల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ నరసింహ కిషోర్ 29 అర్జీలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జేసీ చిన్నరాముడు,డీఆర్‌వో సీతారామమూర్తి, సీపీవో ఎల్.అప్పల కొండ, జిల్లా సహకార అధికారి శ్రీరాములు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ మాధవరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు, అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్‌బి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో 14 రకాల టెస్ట్‌లు

ఎన్‌క్యూఏఎస్ అధికారి నవీన

సీతానగరం,నవంబర్ 25 : ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో 14 రకాల టెస్టులు అందుబాటులో ఉన్నాయని నేషనల్ క్వాలిటి అష్యూరెన్స్ స్టాండర్స్ పర్యవేక్షణాధికారి డా.నవీన తెలిపారు.రఘుదేవపురం-2 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందంతో కలిసి ఈ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, వాటి నిర్వహణ వర్చువల్‌గా పరిశీలించారు. ఏఏఎమ్‌లో 14 రకాల టెస్టులు, 105 రకాలు మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు.వీటిని ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్‌క్యూఏఎస్ నుంచి వారం రోజుల్లో రఘుదేవపురం -2 కేంద్రానికి ధ్రువీకరణ పత్రం వస్తుందని తెలిపారు.ఈ క్యాక్రమంలో వైద్యులు డా.చైతన్య,డా.ఎన్ రాజు ఎంపీ హెచ్‌ఈవో సబ్బారాయుడు, సిబ్బంది పాల్గొన్నారు

వచ్చే నెల రెండో వారం సైన్స్ మ్యూజియం ప్రారంభం



సైన్స్ మ్యూజియం పరిశీలిస్తున్న కలెక్టర్

రాజమహేంద్రవరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : బొమ్మూరులో నిర్మించిన విజ్ఞాన కేంద్రం (సైన్స్ మ్యూజియం) జిల్లాకు ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సైన్స్ మ్యూజియంను సోమవారం సాయంత్రం పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంచుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేపట్టడానికి ఒక కేంద్ర బిందువుగా, ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. డిసెంబరు నాలుగో వారంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.ఆమె వెంట ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.సునత్యరేఖ, తహశీల్దార్ పి.సురేష్‌కుమార్, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, పీఆర్ ఆర్‌డీ కె. ఆర్మ్‌స్ట్రాంగ్, ఫీల్డ్ ఆఫీసర్ వై.దుర్గేష్, టెక్నికల్ అసిస్టెంట్ అజయ్ తదితరులు ఉన్నారు.

యంత్రం.. కుతంత్రం!



నాడు వైసీపీ కార్యకర్తలే కర్షకులు

- దారి తప్పిన సబ్సిడీ పథకం
- ప్రతి మండలానికి యంత్రాలు
- జిల్లాలో రూ.40 కోట్లు ఖర్చు
- రైతులకు అందనంత దూరం
- వైసీపీ పెద్దలకే మేలు
- నీరుగారిన ప్రభుత్వ లక్ష్యం
- చెల్లని సీహెచ్‌సీల మాట
- చోద్యం చూస్తున్న అధికారులు

రాజానగరం, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి) : గత సర్కారు ఒకటి తలిస్తే స్థానిక నాయకులు మరొకటి తలిచారు..ఎవరో బయటి వారికి ఇస్తే ఏం లాభం ఉంటుందని నాడు వైసీపీ నాయకులకు ఇచ్చేశారు. నేడు రైతులకు అందుబాటులో లేకుండా చేసేశారు. ఇంతకీ ఇచ్చిందేమిటంటే.. గత ప్రభుత్వం సంస్కరణ పేరుతో వ్యక్తిగతంగా కాకుండా డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు (సీహెచ్‌సీ)ల ద్వారా రైతు సంఘాలకు యంత్ర పరికరాలు ఇచ్చేలా నిర్ణయించింది. అనుకున్న విధంగా యంత్ర పరికరాలు ఇచ్చింది. అయితే ఆ పథకం అమలే నీరుగారిపోయింది. నేడు ఎప్పటి లాగే రైతులు అద్దె యంత్రాలపై ఆధారపడాల్సిన దుస్థితి తెచ్చింది.

రైతులకు అందని యంత్రాలు

అన్నదాతల సౌకర్యార్థం గత ప్రభుత్వం రాయితీపై దుక్కులు దున్నడం మొదలుకుని వరి కోతలు, నూర్పిళ్ల పూర్తి చేసుకునే యంత్ర పరికరాలను అందుబాటులోకి తెచ్చింది.సబ్సిడీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, వరి కోత యంత్రాలు కేటాయిం చింది. అయితే నాడు వైసీపీ నాయకులకే కేటాయించడంతో అవి సామాన్య రైతులకు అం దకుండా పోతున్నాయి. రైతులకు ఉత్పాదక వ్యయం తగ్గించాలన్న లక్ష్యంతో యంత్ర పరిక రాలు అందుబాటులోకి తెచ్చినట్టు గత వైసీపీ ప్రభుత్వం గొప్పలు చెప్పినప్పటికి క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి అందివచ్చే వరకు రైతులు కంటిమీద కునుకు లేకుండా కాలం వెళ్లదీస్తున్నాడు. ఓ వైపు సాగునీటి కొరత, మరో వైపు పెరుగుతున్న ఎరువులు, పురుగుమందుల ధరలకు తోడు వ్యవసాయ కార్మికుల కొరతతో కొన్నేళ్లుగా సాగు మరింత భారంగా మారుతోంది. వీటికి తోడు వరి కోతల సమయంలో చోటు చేసుకుంటున్న ప్రకృతి విపత్తులు రైతులను కుం గదీస్తున్నాయి.

సీహెచ్‌సీల పర్యవేక్షణ కరువు

గత ప్రభుత్వం సంస్కరణ పేరుతో వ్యక్తిగతంగా కాకుండా డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు (సీహెచ్‌సీ)ల ద్వారా రైతు సంఘాలకు యంత్ర పరికరాలు ఇచ్చేలా నిర్ణయించింది.సుమారుగా రూ.25 లక్షల నుంచి రూ.10 లక్షలు విలువైన యంత్ర పరికరాలకు 50 శాతం రాయితీ కల్పించింది. యూనిట్ ఖర్చులో 10 శాతం మేర సంఘ సభ్యులు భరించాల్సి ఉండగా మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా అందించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలోని ఒక్క రాజానగరం మండలంలో 26 గ్రూపులు ఏర్పాటు చేయగా 44 యూనిట్లు అందించారు. వీటిలో 22 ట్రాక్టర్లు, మిగిలిన యంత్రాలు 22 ఉన్నాయి. వీటితో పాటు ఒక్కోటి రూ.25 లక్షలు విలువ చేసే 2 వరి కోత యంత్రాలు మంజూరు చేశారు. అంటే ఒక్క మండలంలోనే సుమారు రూ.2 కోట్ల వరకూ పెట్టుబడి పెట్టి యంత్రాలను అందించారు. అంటే జిల్లాలో మొత్తంగా 18 మండలాలు ఉన్నాయి.ఈ లెక్కన సుమారు రూ.40 కోట్ల వరకూ ఖర్చుచేసినట్టు సమాచారం. 50 శాతం సబ్సిడీ అంటే రూ.20 కోట్లు అనమాట. యం త్రాలను రైతు భరోసా కేంద్రాల్లోని సీహెచ్‌సీల ద్వారా అవసరమైన రైతులకు అద్దె ప్రాతిప దికన సమకూర్చాల్సి ఉంది.సదరు యంత్ర పరికరాలు కేటాయింపులో అప్పటి ఎమ్మెల్యేలు చెప్పిన వైసీపీ నేతలు, కార్యకర్తలకే పరికరాలు కట్టబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఎవరికి అందుబాటులో ఉండడంలేదు.

నీరుగారుతోన్న సబ్సిడీ లక్ష్యం

సాగు రైతులకు ప్రభుత్వ సబ్సిడీతో కూడిన యంత్ర పరికరాలు పేరుకు సంఘాలకే ఇచ్చినా వాటిలో అత్యధిక శాతం పలుకుబడి కలిగిన ఆయా సంఘాల్లోని ఒకరిద్దరి పర్యవేక్షణలోకి వెళ్లిపోయాయన్న విమర్శలు ఉన్నాయి. యంత్రాల నిర్వహణను వీరంతా వ్యాపార దృష్టితో నిర్వహిస్తుండడంతో ప్రభుత లక్ష్యం నీరుగారుతోంది. పేద రైతులు ప్రైవేటు యంత్రాలకు అధిక ధర చెల్లించాల్సి వస్తోంది. అద్దె ప్రాతిపదికన ఏ ఒక్క రైతన్న కోతకోయించుకోలేకపోవడమే సీహెచ్‌సీల వైఫల్యానికి నిదర్శనం. ఇదే పరిస్థితి జిల్లా వ్యాప్తంగా నెలకొందని పలువురు రైతు సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. అప్పటి అధికార పార్టీ నాయకులు సూచించిన సంఘాలకే యంత్రాలను అప్పగించడం వల్ల వారు చెప్పిందే వేదం అన్నట్టుగా తయారైందన్న ఆరోపణలూ లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యాంత్రీకరణ లక్ష్యం నెరవేర్చే దిశగా సబ్సిడీపై ఇచ్చిన యంత్రాలను వెనక్కు తీసుకోవాలని లేదంటే కూటమి ప్రభుత్వం రైతులకు వ్యక్తిగతంగా రాయితీపై పరికరాలిచ్చి ఆదుకోవాలని కర్షకులు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్ వైద్యం

» ఎమ్మెల్యే ముప్పిడి » పలువురికి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు మండలం దొమ్మేరు, పంగిడి, కాపవరం, పెనకనమెట్ట గ్రామాల్లో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. పంగిడిలో చౌటిపల్లి వెంకటరమణకు రూ.41,048, దొమ్మేరులో వేల్పూరి జానకికి రూ.30,028, పెనకనమెట్టలో గూడపాటి గంగరాజుకు రూ.33,000, కాపవరంలో పేరాబత్తుల వీర వెంకట సత్యనారాయణకు రూ.43,025 చెక్కులను వైద్య సహాయం నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 19 మందికి రూ.11,26,315 మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు వట్టికూటి వెంకటేశ్వరరావు, పొట్రు సిద్దూ, గారపాటి శ్రీదేవి, కేవీకే, పెరుగు పోతురాజు, మేకల శ్రీనివాస్, కె.విజయలక్ష్మి, ఎరుబండి సురేష్, వీకే రంగారావు, ఎస్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడిలో టీడీపీ సభ్యత్వ నమోదు

తాళ్లపూడి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తాళ్లపూడిలో టీడీపీ మండలాధ్యక్షుడు నామన పరమేశ్వరరావు సామిల్లు వద్ద జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విచ్చేసి కార్యకర్తలకు సభ్యత్వాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు, పార్టీ ప్రస్తుత అధినేత చంద్రబాబు.. కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. సభ్యత్వాలపై నాయకులు దృష్టి సారించాలని, సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు బీమా సౌకర్యం, కుటుంబంలోని పిల్లల చదువులకు సహకారం వంటి ప్రయోజనాలు చేకూరేలా పార్టీ చర్యలు తీసు కుంటుందన్నారు. కార్యక్రమంలో కొప్పాక కోటేశ్వరరావు ... కొట్నీస్, ఉడతా వీరేంద్రకుమార్, నాయుడు హనుమంతరావు, నారాయణపురపు పోసియ్య, ఇందుగుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరు సన్మార్గంలో నడవాలి

మాజీ హోం మంత్రి వనిత



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ హోం మంత్రి వనిత

నల్లజర్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): క్రీస్తు బోధనలతో మానవుడు సన్మార్గంలో నడవాలని మాజీ హోం మంత్రి తానేటి వనిత అన్నారు. సోమవారం శింగరాజుపాలెంలో పాస్టర్ పెనుమాక జాన్ మాథ్యూస్ ఆధ్వర్యంలో ఎఫ్‌బీఎం నూతన ఆలయ ప్రతిష్ట జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన వనిత మాట్లాడుతూ యేసు ప్రభువు ప్రేమ, కరుణ, క్షమగుణం, విధేయత వంటి లక్షణాలకు ప్రతిరూపమన్నారు. ఆయనను ప్రార్థిస్తే విశ్వాసుల జీవితాల్లో కష్టనష్టలు తొలగిపోతాయన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి చర్చిలో ప్రత్యేక కీర్తనలు ఆలపించారు. రాజమహేంద్రవరం, ఏలూరు నుంచి వచ్చిన పాస్టర్లు విశ్వం, సామ్యేల్‌జాన్ ఆలయ ప్రతిష్ట చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వామిశెట్టి పావని కుమారి, పరమేశ్వరరావు, మండలంలోని పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ట్రావెల్ బస్సు

» నుజ్జునుజ్జయిన బస్సు » పలువురికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బస్సు

నల్లజర్ల, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): లారీని వెనుక నుంచి ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరు నుంచి విశాఖపట్నానికి 30మంది ప్రయాణికులతో వెళుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు సోమవారం తెల్లవారుజామున నల్లజర్ల మండలం అనంతపల్లి టోల్ ప్లాజా వద్ద ఏలూరు నుంచి రాజమహేంద్రవరం వెళుతున్న లారీని వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన బస్సు డ్రైవర్ కుంబరకుంట రవిచంద్రప్రకాశ్ ఎడమ కాలు విరిగిపోగా 9మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన ప్రయాణికులను రాజమహేంద్రవరం తరలించారు. మంచు ప్రభావంతో ముందుగా వెళుతున్న లారీ కనిపించకపోవడం వల్లే ప్రమాదం జరిగినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సోమరాజు తెలిపారు.

గోపాలపురంలో 1658 మంది ఓటర్లు

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల తుది జాబితా సిద్ధం: తహశీల్దార్

గోపాలపురం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా సిద్ధంగా ఉందని తహశీల్దార్ విద్యాపతి ఒక ప్రకటనలో తెలిపారు. మండలానికి సంబంధించి మూడు పోలింగ్ కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. వాటిలో గోపాలపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో 259, 260 పోలింగ్ కేంద్రాల్లో ఒక్కొక్క కేంద్రంలో 750మంది ఓటర్లు చొప్పున రెండు కేంద్రాల్లో 1400మంది ఓటర్లు ఓటును వినియోగించుకునేందుకు వీలుంటుందన్నారు. స్థానిక జేబీ స్కూల్లో 261వ పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేశామని, ఆ కేంద్రంలో 258మంది ఓటర్లు ఉంటారని అన్నారు. ఓటర్లు సవరణ చేసుకునేందుకు వీలుగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితాను నోటీసు బోర్డులో ఉంచామన్నారు. అలాగే ఓటుకు దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన వారు తమ దరఖాస్తులు అందించేందుకు గడువు ఉందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ చెప్పారు.

చిట్యాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం


వృద్ధుడికి కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్

గోపాలపురం, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిట్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాజమండ్రి అకీరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. సుమారు 60మందికి పరీక్షలు నిర్వహించగా పది మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వారికి ఆరోగ్యశ్రీ కార్డుపై ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ నూతంగి సరోజిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నూతంగి దొరబాబు, గద్దే హరిబాబు, డాక్టర్ జి.కవిత, జి.రవి, మహేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి కొవ్వూరులో స్పెషల్ ఆధార్ క్యాంప్‌లు

కొవ్వూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు మున్సిపాల్టీలో ఈ నెల 26వ తేదీ నుంచి 29 వరకు స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు కమిషనర్ టి.నాగేంద్రకుమార్ తెలిపారు. 26న ఔరంగాబాద్ 6వ సచివాలయం, 27న కొవ్వూరు ప్రభుత్వ జూ నియర్ కళాశాల, 28న ఏఎన్ జడ్పీ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, 29న ఆవులవారి వీధి, 10వ సచివాలయంలో ఆధార్ శిబిరాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

బహుజన్ లాయర్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుధాకర్



పెరవలి, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): బహుజన లాయర్స్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెరవలి మండలం కానూరుకు చెందిన న్యాయవాది వెన్నపు సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బహుజన లాయర్స్ ఫోరం ప్రథమ వార్షికోత్సవం ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు నారాయణప్ప అధ్యక్షతన విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనార్టీల న్యాయవాదుల సమస్యలపై బహుజన లాయర్స్‌ఫోరం పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేసినట్లు తెలిపారు. రాబోయే రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో బీఎల్ఎఫ్ పోటీ చేస్తుందని పేర్కొన్నారు.

చాగల్లు మండల సమావేశం

చాగల్లు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సోమవారం ఎంపీపీ మట్టా వీరాస్వామి అధ్యక్షతన జరిగింది. ఎన్నికల కోడ్ (ఎమ్మెల్సీ) ఉన్నందున ఎటువంటి చర్చలు లేకుండానే సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ఆర్.శ్రీదేవి ఇటీవల బదిలీపై వచ్చినందున సభకు పరిచయం చేసుకున్నారు. ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓం నమశ్శివాయ!

» శివ నామస్మరణతో మారుమోగిన కొవ్వూరు గోష్పాదక్షేత్రం
» భక్తుల కార్తీకమాస పుణ్య స్నానాలు
» శివలింగాలకు అభిషేకాలు
» దీప, స్వయంపాక దానాలు



కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



సుందరేశ్వరస్వామికి పండితుల అభిషేకాలు, ప్రధాన స్నానఘట్టంలో శివలింగానికి అభిషేకాలు చేస్తున్న భక్తులు

కొవ్వూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కొవ్వూరు గోష్పాదక్షేత్రం శివనామ స్మరణతో మారుమోగింది. కార్తీకమాసం నాలుగో సోమవారం కావడంతో వేకువజాము నుంచి పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో గోష్పాదక్షేత్రానికి చేరుకుని గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాన స్నాన ఘట్టాల్లో శివలింగాలకు నదీ జలాలతో అభిషేకాలు చేశారు. మహిళలు అరటి డొప్పల్లో నేతి దీపాలను నదిలో విడిచిపెట్టారు. క్షేత్రంలోని శివ, కేశవులను, సుందరేశ్వరస్వామిని దర్శించుకుని పంచామృత అభిషేకాలు నిర్వహించారు. రావిచెట్టు వద్ద నాగశిలలను పాలు, నదీ జలాలతో అభిషేకించారు. ప్రధాన స్నానఘట్టం, తులసి చెట్టు, రావిచెట్టు, సుందరేశ్వరస్వామి ఆలయ ధ్వజ స్తంభం, నందీశ్వరుని వద్ద మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. క్షేత్రంలోని సుందరేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తులు బారులుదీరి స్వామివారిని దర్శించుకున్నారు. బ్రాహ్మణులకు దీపదానం, స్వయంపాకం దానాలు చేశారు. అలాగే మండలంలోని ఆరికిరేవుల, కుమారదేవం, చిడిపి, పెనకనమెట్ట, ధర్మవరం, దొమ్మేరు, వాడపల్లి, మద్దూరు, వేములూరు, తోగుమ్మి గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు చేశారు. కొవ్వూరు సుబ్రహ్మణ్య స్నానఘట్టంలో కాశీ విశ్వేశ్వరస్వామి పంచాయతన శివాలయం, సంస్కృత పాఠశాలలో గోష్పదేశ్వరస్వామి, పాతవూరులోని ఉమాచోడేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఎటువంటి అవాంచయనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


నిడదవోలులో అన్నసమారాధనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ

రామలింగేశుడి ఆలయంలో అన్నదానం

నిడదవోలు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో అన్నసమారాధన నిర్వహించడం శుభప్రదమని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. స్థానిక బసివి రెడ్డిపేటలో ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయన పట్టణ ప్రజలంతా కలకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని కోరుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, రంగా రమేష్, మద్దిపాటి ఫణీంద్ర, ముంగండి కృపానందం, చెన్నాపరపు రాజా, గంగుల గోపీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో కార్తీక అన్నసమారాధన

దేవరపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం వద్ద కార్తీకమాసం అన్నసమారాధన నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయంలో స్వాములు ఇరుముళ్ళు కట్టుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల బయలుదేరారు. ఇదిలా ఉండగా యర్నగూడెంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవా నిర్వహిస్తున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ధర్మకర్త శ్రీకాకుళపు కాశీవిశ్వనాథం, రోహిణి దంపతులను అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో బళ్లా రవికుమార్, నరహరశెట్టి అంజిబాబు, కె.సత్యసుబ్రహ్మణ్యం, బాలబ్రహ్మానందం, బళ్లా రాము, దేవరాజు శ్రీనివాస్, నరహరశెట్టి హరిరమేష్ పాల్గొన్నారు.


దేవరపల్లి అయ్యప్ప ఆలయంలో స్వాములకు ఇరుముళ్లు

ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

పీజీఆర్ఎస్‌లో ఆర్డీవో సుస్మిత



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో సుస్మిత

కొవ్వూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): డివిజనల్ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో స్వీకరించిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో రాణి సుస్మిత అధికారులకు సూచించారు. సోమవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి ఆరు ఫిర్యాదులు స్వీకరించామన్నారు. ఇళ్ల స్థలాలు, పింఛను, రేషన్‌కార్డు వంటి సమస్యలను మండల కేంద్రాల్లో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

వైద్యానికి ఆర్థిక సాయం

నిడదవోలు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వైద్యం చేయించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం నిడదవోలులోని గాంధీనగర్‌లో రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ నేత్ర వైద్యశాల ఆవరణలో కంఠంశెట్టి శివయ్యకు లయన్స్ క్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో రంగా వెంకటేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి రవికుమార్, జేష్ఠ వెంకటేశ్వరరావు, బేతిన వి.రామన్, బండి రామ్‌గోపాల్, బండి వెంకటేశ్వరరావు, కరుటూరి శ్రీనివాస్, శనగన కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ ఫ్లెక్సీ చించివేతపై

జన సైనికుల ఆగ్రహం

నిడదవోలు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): నిడదవోలులోని అన్న క్యాంటీన్ వద్ద ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఫ్లెక్సీని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌లో భాగంగా తీసి పక్కనపెట్టి ఉంచగా గుర్తు తెలియని వ్యక్తులు చింపివేసారని జన సైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీ చింపిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు పేర్కొన్నారు.

లింగ వివక్ష తగదు

తాళ్లపూడిలో మండల సమాఖ్య ర్యాలీ


తాళ్లపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తాళ్లపూడి, నవంబరు 25 (ఆంధ్ర జ్యోతి): మండల సమాఖ్య ఏపీఎం మంగాయమ్మ ఆధ్వర్యంలో సోమవారం జెండర్ ఆధారిత వివక్షపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. అనంతరం మండల సమాఖ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మంగాయమ్మ మాట్లాడుతూ లింగ వివక్షను వ్యతిరేకించాలని, ఆడ, మగ పిల్లలను సమానంగా పెంచాలని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణాపై ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీఆర్వో లీలావతి, పాల్మిత్ర శ్రీను, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

భద్రాద్రికి విశాఖ కార్పొరేటర్ పాదయాత్ర

» సీఎం చంద్రబాబు కోసం రాములోరికి మొక్కు » రాజానగరం చేరుకున్న యాత్ర



రాజానగరంలో స్వాగతం పలుకుతున్న అభిమానులు

రాజానగరం, నవంబరు 25 : చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు నుంచి సత్యశీలుడుగా బయటకు వచ్చి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తే కాలినడకన భద్రాచలం వచ్చి రాములోరికి మొక్కు చెల్లించుకుంటానంటూ విశాఖ 69వ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేపట్టిన పాదయాత్ర సోమవారం రాజానగరం చేరుకుంది. స్థానికులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి రాక్షస పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు చేశారని, అప్పుడు భద్రాద్రి రామయ్య వద్దకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నానని, దీనిలో భాగంగా ఈ నెల 20న విశాఖపట్నంలోని తుంగలం రామాలయం నుంచి పాదయాత్ర ప్రారంభించానని చెప్పారు. విశాఖ నుంచి భద్రాచలం సుమారు 420 కిలోమీటర్ల మేర ఈ పాదయాత్ర చేపట్టి భద్రాద్రి రామయ్యకు మొక్కు తీర్చుకుంటానన్నారు. దారిపొడవునా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎదురేగి స్వాగతం పలకడం తనకు మర్చిపోలేని అనుభూతినిస్తుందన్నారు. కాగా రాజానగరంలో ఆయనకు స్వాగతం పలికిన వారిలో మునసా అప్పారావు, ముప్పిడి నాగేశ్వరరావు, యలమంచిలి వీరబాబు, పితాని సత్యనారాయణ, నీలపాల ముత్యాలు, దొమ్మేటి అప్పారావు తదితరులున్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు


ఇళ్ల స్థలాల కోసం పేర్లు నమోదు చేస్తున్న మధు

రాజమహేంద్రవరం అర్బన్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు పట్టణాల్లో పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు. సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సింహాచలనగర్, హుకుంపేట తదితర ప్రాంతాల్లో పేదల నుంచి ఇళ్ల స్థలాలకు పేర్లు నమోదు కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎంపీ భరత్‌రామ్ ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపాలని కోరారు. గత ప్రభుత్వం 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామని చెప్పినప్పటికీ పేదలు వాటికి సుముఖత చూపలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లే అవుట్లను మార్పు చేసి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కె.లావణ్య, నగర కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల జైలు

కొవ్వూరు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇంటి తాళాలు బద్దలుగొట్టి దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్టు సీఐ పి.విశ్వం తెలిపారు. 2022 సెప్టెంబరు 6వ తేదీన దుండగులు కొవ్వూరులోని గౌతమీనగర్‌లో ధూళిపాళ్ల దక్షిణామూర్తి ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని రూ.2.40 లక్షలు విలువైన వస్తువులను దొంగిలించుకుపోయారు. దీనిపై బాధితుడి ఫిర్యాదుతో అప్పటి సీఐ ఏఎల్ఎస్ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దొంగతనానికి పాల్పడిన ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిత్తాపూర్ గ్రామానికి చెందిన తిరువీధి సురేంద్రను అరెస్టు చేసి కొవ్వూరు 2వ ఏజేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపర్చారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో సురేంద్రకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రెండో ఏజేఎఫ్ సీఎం కె.నాగలక్ష్మి సోమవారం తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పీపీ డి. బాబూరావు వాద న లు వినిపించగా కోర్టు కానిస్టేబుల్ హరి సహకరించినట్టు సీఐ విశ్వం తెలిపారు.

పాఠశాలకు బంతుల వితరణ



చాగల్లు, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ దాతలు 20 బంతులు అందజేశారు. ఊనగట్ల జైభీమ్ యూత్ సహకారంతో సుమారు రూ.15 వేలు విలువ గల బంతులను వ్యాయామ ఉపాధ్యాయురాలు జె.విజయలక్ష్మికి అందజేశారు. యూత్ సభ్యులకు, యోగా టీచర్ ప్రేమ్‌చంద్‌కు ఈసందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులను పలువురు అభినందించారు.

ఘనంగా కార్తీక దీపోత్సవం

రాజమహేంద్రవరం కల్చరల్, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కోటగుమ్మం పుష్కరఘాట్, శివుడి విగ్రహం వద్ద సోమవారం కార్తీక మాస దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 12ఏళ్లుగా ఈ దీపోత్సవం నిర్వహిస్తున్నారు.

విశ్వేశ్వరస్వామికి లక్షపత్రి పూజ

అనపర్తి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): పీరా రామచంద్రపురంలో అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లక్షపత్రి పూజ నిర్వహించారు. గణపతి హోమంతో ప్రారంభించిన ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.